

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 2 ఆగస్టు 2025

పేజీలు 14




## హౌసింగ్ కాలనీలలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** హౌసింగ్ కాలనీలలో విద్యుత్, రోడ్ల నిర్మాణం వంటి మౌలిక వసతుల కల్పన ఖచ్చితంగా జరగాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని సమావేశంలో హౌసింగ్ పురోగతిపై డిఆర్‌డిఏ పిడి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు వారాల వ్యవధిలో 217 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశామని, ఈసంఖ్యను 300కు పెంచాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ లేఔట్లలో సమస్యలు ఉన్నట్లయితే ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు తహశీల్దార్‌లతో సమన్వయం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఈ

మిగతా 2లో

## తహసీల్దార్ కార్యాలయంలో అనధికార సర్వేయర్


**డీఆర్‌డీఏలో విధులు**

**గుడిపాల మండల పరిధిలో సర్వే నిర్వహిస్తూ అనధికార వసూళ్లు**


**తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కుర్చీతో సకల మర్యాదలు**

**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** అధికారం మనదైనప్పుడు ఏది చేసినా తప్పే కాదన్నట్లు ఏకంగా ఓ ఉద్యోగి జిల్లా కేంద్రంలోని డిఆర్డిఏ శాఖలో సీసీగా విధులను నిర్వహించ వలసి ఉండగా అక్కడ ఉన్నత అధికారిని ఏమాత్రం లెక్కచేయకుండా తన ఇష్టానుసారం ఎలాంటి ఆదేశాలు లేకుండా అనుమతులు లేకుండా గుడిపాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సర్వే అవతారం ఎత్తి అందిన దోచుకు తింటున్నాడు అని తెలిసింది. కూటమి నాయకుల అండతో ఈ సిబ్బంది జిల్లా అధికారులను ఏమాత్రం ఖాతారు చేయకుండా చేస్తున్న ఆగడాలకు చివరకు ఉన్నతాధికారులు కూడా అతన్ని కనీసం మందలించడానికి కూడా ముందుకు రావడం లేదని తెలిసింది. దీంతో ఇతగాడు డీఆర్‌డీఏతో పాటు గుడిపాల మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆడింది ఆట పాడిందే పాటగా తయారైంది. గుడిపాల తహసీల్దార్ కార్యాలయంలో సర్వే పోస్ట్ ఉన్న ఆ పోస్టుకు ఎవరు సర్వేయర్ లేక పోవడంతో ఇతగాడు తనకు అండగా ఉన్న కూటమి నాయకుల అండతో తహసీల్దార్ కార్యాలయంలో సర్వే అవతారంలో మండల వ్యాప్తంగా ఎక్కడ భూముల సర్వేచేయాలన్న నేరుగా వెళ్లి సర్వే చేయించి వారి వద్ద నుండి లక్షల రూపాయలను వసూలు చేసుకుంటున్నాడని తెలియవచ్చింది. తహసీల్దార్ కార్యాలయం సంబంధించి మండల పరిధిలో ఉన్న ప్రతి గ్రామ సచివాలయంలో విలేజ్ రెవెన్యూ అధికారులు ఉన్న వారిని కూడా ఈ బినామీ సర్వేయర్ లెక్క చేయకుండా వారిని భయభ్రాంతులకు గురిచేసి వారి గ్రామ సచివాలయ పరిధిలో కూడా తనకు కావాల్సిన వారి భూములను సర్వే చేయించి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇతర సర్వేయర్ల సంతకాలతో వారి భూములను చక్కదిద్ది ఇస్తున్నట్లు



మిగతా 2లో

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానము

శ్లో॥ వక్రతుండ మహాకాయ కోటి సూర్యసమప్రభ।
నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా॥

కాణిపాకం, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా.
email : kanipakam_eo@yahoo.com www.srikanipakadevasthanam.org
విచారణ కొరకు : 08573 - 281540, 281747.

**శాశ్వత నిత్యాన్నదాన పథకం** (రూ.5,116/- నుండి రూ.1,00,116/- ఆపైన)

స్వయంభు క్షేత్రం, అన్నదానమునకు విరాళములు అందించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కండి ఆదాయ పన్ను సెక్షన్ 80 (జి) మినహాయింపు కలదు.

యూనియన్ బ్యాంక్, కాణిపాకం.
A/c. No. 136110011000002
IFSC CODE : UBIN0813613

ఒక్క రోజు అన్నదాన పథకం
22 మందికి - రూ. 1,116/-
42 మందికి - రూ. 2,116/-
62 మందికి రూ. 3,116/-
82 మందికి - రూ. 4,116/-

**శ్రీ సిద్ధి వినాయక గోసంరక్షణ పథకం** (రూ.1,116/- ఆపైన)

గోపూజకు మించిన పూజ మరొకటి లేదు గోవు పవిత్రమైనది. భూత, భవిష్యత్, వర్తమాన సంపదలు గోవులే. గోవుల యందు సర్వదేవతలు నెలవై ఉన్నారు. గోపూజ, గోప్రదక్షిణ చేయండి. సమస్త శుభ ఫలితాలను పొందండి. స్వామివారి గోసంరక్షణ ట్రస్టునకు విరాళాలు సమర్పించువారు.



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం
A/c. No. 39570342912
IFSC CODE : SBIN0010105
ఆదాయ పన్ను సెక్షన్ 80 (జి) మినహాయింపు కలదు.

**సంకట గణపతి వ్రతం**

ప్రతినెల పౌర్ణమి తరువాత వచ్చే చవితి కృష్ణపక్ష చతుర్థి రోజున సంకట హర గణపతి వ్రతం జరుగును. ఈ వ్రతంలో భక్తులు పాల్గొని సకల విఘ్నములు తొలగించుకొని స్వామి వారి కృపకు పాత్రులు కండి.

టిక్కెట్ ధర రూ.350/-
(1 ఒకరికి) పూజా సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చెదరు
2025వ సంవత్సరములో సంకటచతుర్థి జరుగు తేదీలు
14-08-2025
10-09-2025
08-11-2025
08-12-2025
సంకటహర చతుర్థి రోజు సాయంత్రం 6 గం॥లకు స్వామి వారి స్వర్ణ రథోత్సవం జరుగును.



**శాశ్వత పూజలు (10 సం॥ కాలపరిమితి)**

| | |
|---|---|
| కళ్యాణోత్సవం | రూ. 15,116/- |
| గణపతి హోమము | రూ. 10,000/- |
| ఊంజల్ సేవ | రూ. 7,500/- |
| అభిషేకము | రూ. 7,500/- |
| నిత్యార్చన | రూ. 2,500/- |
| ఉచిత ప్రసాదము | రూ. 1,116/- |
| ఉదయాస్తమాన సేవ | రూ. 1,00,000/- |

పై పూజకు నిర్ణయించిన రుసుములు నేరుగా బ్యాంకు డ్రాఫ్టులు / ఆన్‌లైన్ ద్వారా కార్యనిర్వహణాధికారి, స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానము, కాణిపాకం వారి పేరు మీద రశీదు పొందగలరు.

బ్యాంకు వివరములు :
యూనియన్ బ్యాంక్, కాణిపాకం
A/c. No. 136110011000002
IFSC CODE : UBIN0813613

Online ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసి Transaction Details, పూర్తిపేరు, గోత్రనామాలు, చిరునామా మరియు జరుపవలసిన తేది వివరములును email:kanipakam_eo@yahoo.comకి పంపగలరు.

ఆర్జిత సేవల్లో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొనవలెను

పరోక్ష సేవలు
aptemples.ap.gov.in
ద్వారా Kanipakam Official
యూట్యూబ్ ఛానల్ ద్వారా వీక్షించవచ్చు.

విరళములు డ్రాఫ్టులు, చెక్కులు లేదా నగదు ద్వారా గాని కార్యనిర్వహణాధికారి, స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానము, కాణిపాకం వారి పేరు మీద పంపవలయును.

విచారణ - 08573-281540, 98858 86615, 94917 77020

శ్రీ స్వామివారి సేవలో ...



డా॥ కె. మురళీమోహన్
ఎమ్మెల్యే, పూతలపట్టు.



కె. పెంచల కిషోర్, B.Tech., M.B.A.,
కార్యనిర్వహణాధికారి & డిప్యూటీ కలెక్టరు.

## వితంతు పెన్షన్ పంపిణీ చేసిన ఎంపీడీఓ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం ఉదయం ఎంపీడీవో శ్రీనివాసులు స్థానిక టిడిపి నాయకులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులకి, వితంతువులకి ఇంటి వద్దనే పెన్షన్ ప్రక్రియను ఉదయం ఏడవ గంటల నుండే సచివాలయ సిబ్బంది ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు.



తిరుపతి జిల్లా వాకాడు మండలంకి మొత్తం 5319 ఫించన్ దారులలో ఇప్పటివరకు 94% పంపిణీ చేయడం జరిగిందని, మిగతా 100% రేపటిలోగా పూర్తి చేయాలని సంబంధిత సచివాలయ సిబ్బందికి ఎంపీడీఓ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. నూతనంగా విడుదలైన స్పౌజ్ క్యాటగిరి పెన్షన్లను ఎంపీడీఓ టిడిపి నాయకులు కాటంరెడ్డి రామలింగారెడ్డిరితో కలిసి వాకాడులో పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో వాకాడు మండల డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి ప్రవల్లిక పాల్గొన్నారు.



## నూతన పింఛన్లు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలో నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. శుక్రవారం ఉదయం 16, 17, 18,19, సచివాలయాలు పరిధిలో పింఛన్ తీసుకుంటూ భర్త చనిపోయిన మహిళలకు నూతనంగా వితంతు పింఛన్లు మంజూరైనట్లు జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య పేర్కొన్నారు. డిసెంబర్ 2023 నుంచి అక్టోబర్ 2024 మధ్యలో చనిపోయిన వారందరికీ పింఛన్లు ఇవ్వడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ లో భాగంగా మొట్టమొదటగా పింఛను మొత్తాన్ని 3000 నుంచి 4000 చేసి, చెప్పినట్లుగా 2024 ఏప్రిల్, మే, జూన్ నెలలో 1000 రూపాయలుబ్యాలెన్స్ లో కలిపి జూలైలో రూ.7వేలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ సహకారంతో అభివృది చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఇజ్రాయిల్ కుమార్, యూనిట్ ఇంచార్జ్ ఆవులు వెంకటేశ్వర్లు, యూనిట్ కో కన్వీనర్ పురుషోత్తం, బూత్ కన్వీనర్లు రుద్రరాజు సుధాకర్ రాజు మునగాల చక్రవర్తి కోసూరు కృష్ణ, వేముసాని మురళి, అడ్మిన్లు రాధాకృష్ణ రాములు సుధీర్ పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణం పనులు వేగవంతం చేయండి

### ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** చిత్తూరు, పలమనేరు, మదనపల్లి డివిజన్‌లలో రహదారి నిర్మాణం పనులు వేగవంతం చేయాలని రాష్ట్రఆర్ అండ్ బి శాఖ మంత్రి బీ.సీ జనార్దన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పలమనేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం పలమనేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు జిల్లా ఆర్ అండ్ బి అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎన్.అమర్నాథరెడ్డి డిసిసి బ్యాంక్ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ చిత్తూరు, మదనపల్లి, పలమనేరు డివిజన్ పరిధిలో ఎం.డి.ఆర్, ఎస్. హెచ్, నాబార్డ్ కింద మంజూరైన రహదారి అభివృద్ధి పనులను త్వరితగతిన టెండర్ ప్రక్రియను పూర్తిచేసి, 6 నెలలలోపు రహదారి పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పలమనేరు నియోజవర్గంలో మంజూరైన రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పలమనేరు నియోజకవర్గం పరిధిలో అటు తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల మధ్య ఉన్న రహదారుల అభివృద్ధి కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకురాగా, ఇంటర్ స్టేట్ ఫండ్స్ నిధుల మంజూరు కొరకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అదే సమయంలో ఇంటర్ స్టేట్ ఫండ్స్ కొరకు ప్రణాళిక రచించి నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. 100 శాతం పాట్ హోల్స్ ఫ్రీ కింద మంజూరైన పనులు పూర్తయినట్లు మంత్రికి అధికారులుతెలియజేశారు. పెండింగ్ బకాయిలుకాంట్రాక్టర్లకు చెల్లించాలని మంత్రి దృష్టి తీసుకురాగా పరిష్కరిస్తామని తెలియజేశారు. రహదారుల నాణ్యతవిషయంలో రాజీపడవద్దని, అందుకు ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆర్అండ్‌బి శాఖకు మంచి పేరు తీసుకొచ్చేలా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు.



## పెన్షన్ల పెంపు ఘనత సీఎం బాబుదే

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** పేదలకు పింఛన్‌లను ప్రవేశపెట్టిన ఘనత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుదే అని పెన్షన్ పథకాన్ని ప్రారంభించి దేశంలోనే అత్యధిక పెన్షన్ ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వనికి మాత్రమే సాధ్యమవుతుందని టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్యయాదవ్ అన్నారు. మండలంలోని పలు పంచాయతీలలో పెన్షన్‌లను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్ పలువురు వృద్ధులు, దివ్యాంగులకు, వితంతువులకు పింఛన్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్లు అందించి లబ్ధిదారుల్లో ఆనందం నింపిన ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. పేదలకు అండగా వారు శాశ్వతంగా ఆనందం చూడాలన్నదే సీఎం నారా చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# తహసీల్దార్ కార్యాలయంలో అనధికార సర్వేయర్

(మొదటిపేజీ తరువాయి)

కూడా తెలుస్తోంది. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉండే గుడిపాల మండల కేంద్రంలో ఇంత అవినీతి జరుగుతున్న అక్కడి ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉన్నతాధికారులు కూడా ఇతని గురించి పట్టించుకోకపోవడం పలు ఆశ్చర్యానికి గురిచేస్తుంది. జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో ఉండే డిఆర్డిఏలో వెలుగు సీసీగా తనకు అప్పగించిన లాగిన్‌ల ద్వారా లాగిన్ చేసే ఉద్యోగంలో ఉంటూ ఇక్కడ ఏమాత్రం అంటే కనీసం గంట సమయం కూడా విధులు నిర్వహించకుండా తన నాలుగు చక్రాల వాహనాలతో నేరుగా గుడిపాలకు చెక్కేస్తున్నాడు. ఇతను గాడికి ఉన్నతాధికారి హోదాతో తాసిల్దార్ కార్యాలయంలో అనధికారికంగా ఒక బీరువా రెండు కంప్యూటర్ ల్యాప్టాప్ లుతోపాటు అతని వద్దకు వచ్చే వారి కోసం నాలుగు కుర్చీలు ప్రత్యేక క్యాబిన్ కూడా ఏర్పాటు చేశారంటే ఇతగాడి ఆటలు తాసిల్దార్ కార్యాలయంలో ఎలా ఉంటుందో చూసిన వారికి అర్థం కాక మానదు. అలాగే గత వారం ఈ అనధికార సర్వే గుడిపాల మండల కేంద్రానికి సమీపంలో గ్రామంలో ఓ భూసామికి సంబంధించిన భూమిని సర్వే చేయించి అందుకు సంబంధించి లోసుగులను పూడ్చడానికి సుమారు లక్ష యాభై వేల రూపాయలను అప్పనంగా తీసుకున్నాడు అని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. అవినీతికి పాలతోడేవారు ఎవరైనా కూడా విడిచి పెడితే ప్రసక్తే లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ పక్క కరాకండిగా చెబుతున్న ముఖ్యమంత్రి మాటలను ఏమాత్రం ఖాతాలు చేయకుండా ఈ ఉద్యోగి ఇలా ప్రవర్తించడానికి ఆయన కారణం మండల కేంద్రంలో అధికార పార్టీకి చెందిన ఓ బడా నాయకుని అండదండలు పుష్కలంగా ఉన్నాయని కూడా తెలియ వచ్చింది. తనను ఎదిరించి ఎవరు మాట్లాడిన వారి గురించి తనకు అండగా ఉన్న కూటమి నాయకుల వద్దకు వెళ్లి చెప్పి వారికి వార్నింగ్ ఇచ్చే విధంగా చేయగలిగిన ఈ ఉద్యోగి ప్రభుత్వంలో జీతం తీసుకుంటూ ప్రభుత్వ అధికారులపైనే ప్రజాప్రజనులకు ఫిర్యాదు చేస్తూ వారిని కూడా మభ్యపెట్టి వారు పంపించే రైతుల నుండి కూడా గుట్టుచప్పుడు కాకుండా అనధికారకంగా భారీ మొత్తంలో వసూలు చేస్తున్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. అసలు ఇంత ధైర్యంగా తన ఉద్యోగాన్ని చేయకుండా మండల పరిధిలో సర్వేయర్‌గా గుర్తింపు పొందిన ఈ అనధికార సిబ్బంది గురించి మరిన్ని కథనాలు మరో సంచికలో నేటి దినపత్రిక సూర్య పాఠకుల ముందుకు తీసుకురానున్నది.

## హౌసింగ్ కాలనీలలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించండి

(మొదటిపేజీ తరువాయి)

నెలలోపు రెండు లేదా మూడు గృహ నిర్మాణాలు పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసే బాధ్యత ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు తీసుకోవాలని తెలిపారు. మండల స్థాయిలో గృహ నిర్మాణాలు పూర్తి చేయడానికి వెలుగు సిబ్బం, ఏపీఎంలతో కసి ఎంపీడీఓలు కనీసం రెండు మండలస్థాయి సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. గృహ నిర్మాణాల పురోగతిని ఎంపీడీఓలు క్షేత్రస్థాయికి వెళ్లి క్రమం తప్పకుండా పరిశీంచాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో గృహ నిర్మాణాల పూర్తికి హౌసింగ్ ఏఈలతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న అసలైన యాక్టివ్ బెనిఫిషరీల సంఖ్యను మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దాదాపుగా పూర్తయ్యే స్థితిలో ఉన్న ఇంటి నిర్మాణాలకు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. పూర్తయిన గృహ నిర్మాణాలకు సంబంధించి బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని తెలిపారు. డిఆర్‌డిఏ ద్వారా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులను గుర్తించి స్వయం సహాయక సంఘాల ద్వారా అర్హులకు రుణాలు మంజూరు చేయాలని, రుణాల మంజూరులో అవినీతికి పాల్పడరాదని తెలిపారు. వరుస సమీక్షలు నిర్వహించి బేస్మెంట్ లెవెల్, రూఫ్ లెవెల్ లో ఉన్న ఇంటి నిర్మాణాల లబ్ధిదారులను గుర్తించి వారికి అదన ఆర్థిక సహాయం అంంచేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌసింగ్ కాలనీలలో విద్యుత్, రోడ్డు నిర్మాణం వంటి మౌలిక వస్తువుల కల్పన ఖచ్చితంగా జరగాలని తెలిపారు. గృహ నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్స్, సిమెంటు అందుబాటులో ఉంచుకోవాలని, నాణ్యతలో రాజీ పడవద్దు అని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రూ. 137.19 కోట్లు ఖర్చు చేసి 6,175 గృహాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో గృహ నిర్మాణాలు బిలో బేస్మెంట్ లెవెల్‌లో 73, బేస్మెంట్ లెవల్ 1219, రూఫ్ లెవెల్ 467లో ఉన్నాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హౌసింగ్ ఈఈ కె.శంకరప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

## అడవిలోకి చొరబడుతున్న వ్యక్తి అరెస్టు

### పిడిలేని గొడ్డలి స్వాధీనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు ప్రాంతంలో నిషేధిత అడవుల్లోకి ప్రవేశిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి పిడిలేని ఇనుపగొడ్డలిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి.బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఏఆర్ఎస్ఐ ఎన్.ఈశ్వర్ రెడ్డి టీమ్ స్థానిక ఎఫ్బీఓ ఎం.కస్తూరి బాయితో కలసి గురువారం పుత్తూరు రేంజ్, పాలమంగలం అటవీ సెక్షన్‌లో కూంబింగ్ చేపట్టారు. అరణ్య కండ్రిగ అటవీప్రాంతంలో కొందరు వ్యక్తులు కనిపించారు. వీరిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, వారు అడవుల్లోకి పారిపోయారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతనివద్ద నుంచి పిడిలేని గొడ్డలిని స్వాధీనం చేసుకున్నారు. అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. పట్టుబడిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. హెడ్ కానిస్టేబుల్ వీ. శ్రీనివాసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సైలెన్సర్లు, హారన్‌లను నిర్వీర్యం చేసిన పోలీసులు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** మోటార్ వాహనాల చట్టానికి వ్యతిరేకంగా అధిక శబ్దం చేసే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు, ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ హారన్ స్పీకర్లను రోడ్డు రోడ్డు రోలర్ సాయంతో తిరుపతి జిల్లా పోలీసులు నిర్వీర్యం చేశారు. అధిక శబ్దాన్ని చేసే హారన్లు సైలెన్సర్లను తొలగించి తిరిగి వాహనాలను యజమానులకు అప్పగించారు. వాహనా యజమానులకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణ ఆచారి నేతృత్వంలో సీఐ సంజీవ్‌కుమార్ ట్రాఫిక్ ఎస్ఐలు కౌన్సెలింగ్ నిర్వహించారు. 60 ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు, 500 వాహనాల సౌండ్ హారన్ స్పీకర్లను ధ్వంసం చేశారు. శుక్రవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ ఎవరైనా పోలీస్ నిబంధనలకు వ్యతిరేకంగా సౌండ్ హారన్లు అమర్చుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సౌండ్ హార్నును అమర్చిన మెకానికులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు.






## నేడు సర్వసభ్య సమావేశం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సన్నారెడ్డి విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం ఉదయం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మనోహర్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శాఖల వారీగా జరగబోయే అభివృద్ధిపై పూర్తి వివరాలతో ఆయా శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని కూడా ప్రకటనలో తెలిపారు.

## తల్లి పాలతో చిన్నారులకు రోగ నిరోధక శక్తి

**గూడూరు, మేజర్‌న్యూస్:** తల్లి పాలు చిన్నారులకు అత్యంత శ్రేష్టమైనవని సిడిపిఓ మెహబూబి



తెలిపారు. శుక్రవారం చిల్లకూరు మండలం బూదనం గ్రామంలో జరిగిన తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ అపుడే పుట్టిన చిన్నారులకు ముర్రుపాలు ఇవ్వడం వలన చిన్నారుల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాల్లో ఇస్తున్న బలవర్ధకమైన ఆహారాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. గర్భవతులు, బాలింతలకు తల్లిపాల ప్రాధన్యాతను వివరించారు. గ్రామంలో చిన్నారులు మహిళలతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రేణుకమ్మ, కార్యకర్తలు తేజ్యోవతి, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీనిధి రుణాలు 23 నెలలకల్లా చెల్లించండి

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని స్త్రీశక్తి భవనంలో మహిళలు తీసుకునే రుణాలపై అవగాహన సమావేశం జరిగింది. స్త్రీనిధి రుణాలు 23 వాయిదాలు లోగా చెల్లించాలని స్త్రీనిధి మేనేజర్ మల్లేశ్వరయ్య తెలిపారు. శుక్రవారం ఉదయం వాకాడు వెలుగు ఏపీఎం పోలమ్మ ఆధ్వర్యంలో నెల్లిపూడి, జువ్వినట్టు,



ముట్టెంబాక సంఘ బంధం మహిళలకు అవగాహన కల్పించారు. ఆయన శ్రీనిధి పథకం మేనేజర్ మల్లేశ్వరయ్య మాట్లాడుతూ.రూ.50 వేలు లోను నెలకు 2500, రూ.లక్షకు నెలకు రూ.5వేలు 22 నెలలు చెల్లించి 23వ నెలలో క్లోజ్ చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సీసీ సరోజనమ్మ, సంఘ బంధం సభ్యులు, విఒఏలు పాల్గొన్నారు.

## ఎస్సీ గురుకులంలో 5, 10 తరగతులకు స్పాట్ అడ్మిషన్స్



**వాకాడు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్‌సి గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి, 10వ తరగతులకు స్పాట్ అడ్మిన్‌లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కిషోర్ బాబు పేర్కొన్నారు. 5వ తరగతిలో 6ఖాళీలు, 10వ తరగతిలో 12 ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. 5వ తరగతిలో అడ్మిన్ కొరకు ఎంట్రన్స్ పరీక్ష అర్హత సాధించకపోయినా ఈనెల 2వ తేదీ లోగా పాఠశాలలో సంప్రదించాలన్నారు. 10వ తరగతికి టిసి, ఆధార్ కార్డు, ఫోటో తీసుకొని రావాలన్నారు.

## స్కూటర్ బోల్తా పడి వ్యక్తికి గాయాలు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** స్కూటర్ బోల్తా పడి వ్యక్తికి గాయాలైన సంఘటన శుక్రవారం చౌడేపల్లిలో చోటుచేసు కుంది. బాధితుని కథనం మేరకు మండలంలోని పంచాయతీ కేంద్రం చారాలకు చెందిన ఉత్తరాది రమణ గ్రామానికి సమీపంలోని సచివాలయం వద్దకు తన టు వీలర్‌పై బయలు దేరాడు. జంగాలపల్లి క్రాస్ వద్ద స్కూటర్ అదుపుతప్పి కిందకు పడింది. రమణకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డా అతన్ని 108 సేవలు ద్వారా మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## కోట గిరిజన కాలనీలో పెన్షన్లు పంపిణీ

**కోట, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా



చంద్రబాబునాయుడు పిలుపు మేరకు గూడూరు నియోజవర్గం శాసనసభ్యులు డా.పాశిం సునీల్ కుమార్ సూచన మేరకు తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ కూటమి ప్రభుత్వం ద్వారా ప్రతినెలా 1వ తేదీన గ్రామాలలో సచివాలయం సిబ్బందితో కలిసి పింఛన్లు పంపిణీ చేసే సేవా కార్యక్రమాల్లో భాగంగా కోటలోని నార్త్ గిరిజన కాలనీలో ఎంపీటీసీ సభ్యులు దారా సురేష్, ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేశారు.

## జిల్లాలో పాఠశాలలకు స్పాట్ అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యంలో నడుస్తున్న జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు, పుత్తూరు, చిల్లకూరు, దక్కిలి, కోట, నాయుడుపేట, పుదూరు, సూళ్ళూరుపేట, వాకాడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో మిగిలి ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు జిల్లా సాంఘికసంక్షేమ శాఖాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో వాకాడు పాఠశాలలో ఐదవ తరగతిలో ఉన్న పరిమిత ఖాళీలకు, నాయుడుపేటలోని తొమ్మిదవ తరగతిలో ఉన్న ఖాళీలకు, నాయుడుపేట, చిల్లకూరులలోని పాఠశాలల్లో బైపీసీ, ఎంపీసీ, వాకాడులో సీఈసీ, ఎంఈసీ ఖాళీలకు, పుత్తూరులోని సీఈసీ, హెచ్ఇసీ కోర్సులలో ఉన్న ఖాళీలకు స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్‌ను ఈనెల 11లోపు నేరుగా కలసి ప్రవేశాలు పొందాలని తెలియజేశారు.

# స్కూళ్లు, కాలేజీల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చాలి

### విద్యార్థుల కదలికలపై దృష్టి పెట్టాలి... ఏఎస్పి మనోహరాచారి

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రైవేటు స్కూళ్లు, కళాశాలల వద్ద హై రెజ్యూలేషన్ కలిగిన సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ రవి మనోహరాచారి తెలిపారు. శుక్రవారం నగరంలోని ఒక ప్రైవేటు కల్యాణ మండపంలో తిరుపతిలోని ప్రైవేట్ స్కూల్స్ కళాశాలల యాజమాన్యంకు పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎస్పి రవి మనోహరాచారి మాట్లాడుతూ స్కూలు గానీ కళాశాల కానీ పెట్టడానికి యాజమాన్యానికి ఎంతో ఖర్చు అవుతుందని, స్కూల్ పెట్టడం ఎంత ముఖ్యమో దానికి సంబంధించిన భద్రతా చర్యలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యమని చెప్పారు. మనిషి తప్పు చేస్తారు కానీ టెక్నాలజీ






తప్పు చేయదని పేర్కొన్నారు. స్కూల్లో కళాశాలల వద్ద వయసు మళ్ళిన వారిని సెక్యూరిటీ గార్డులుగా వాచ్మెన్‌గా పెట్టడం కన్నా యుక్త వయసులో ఉన్న వారిని వాచ్మెన్‌గా ఏర్పాటు చేసుకుంటే మంచిదని సూచించారు. ఇంటర్మీడియట్ చదువుతున్న పిల్లలు మైనర్లే కావున ఎవరైనా రాజకీయ నాయకులు వాళ్ల సభలకి సమావేశాలకి పిల్లల్ని పంపమంటే పంపమని కరాకండిగా చెప్పాలన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం వల్ల ఎవరైనా యూటీజింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థుల కదలికలపై నిరంతరం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిఘా పెట్టాలన్నారు. స్కూలు కళాశాలల బస్సులు ఫిట్నెస్ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లు ఉండే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని పోలీస్ ఆఫీసర్లు, విద్యాశాఖ అధికారులు ప్రైవేటు స్కూళ్లు కళాశాలల యాజమాన్యం పాల్గొన్నారు.

## క్యాన్సర్ దంపతులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ భారీన పడ్డ భార్య, భర్తలకు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తక్షణ అవసరాల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించినట్లు మండల అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు. చిట్టమూరు మండలం పెళ్ళకూరు గ్రామ పంచాయతీ కొత్త చెరువు కట్ట గ్రామానికి చెందిన బందిలి వెంకటయ్య,బందిలి మంగమ్మ దంపతులు క్యాన్సర్ వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్నారు. వయసు మీద పడి అనారోగ్యంతో బాధపడుతున్న దంపతులు విషయం ఎమ్మెల్యే దృష్టికి రాగా వెంటనే తన సొంత నిధుల నుండి తక్షణ వైద్య అవసరాల నిమిత్తం ఆర్థిక సాయం సచివాలయ సిబ్బంది ద్వారా అందించారు.ఆపదలో ఉన్న వారికి సహాయం చేసి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యేకి క్యాన్సర్ బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## పాలిటెక్నికల్ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు స్వీకరణ : ప్రిన్సిపాల్

**సత్యవేడు మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు పాలిటెక్నికల్ కళాశాలలో వివిధ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్ల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు స్థానిక పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి చెప్పారు.శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ సత్యవేడు పాలిటెక్నికల్ కళాశాలలో ఈసీఈ 46, మెకానికల్ ఇంజనీర్ 62, సివిల్ ఇంజనీర్ 63 సీట్లు భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పాలిసెట్ 2025 హాల్ టికెట్, ర్యాంకు కార్డు,పదవ తరగతి మార్క్ లిస్ట్,టిసి,ఎస్సీ ఎస్టీ బీసీలు కుల ధ్రువీకరణ పత్రం,నాలుగవ తరగతి నుంచి పదవ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, ఉద్యోగరీత్యా బయట ఉన్న తల్లిదండ్రుల పిల్లలు తహసిల్దార్ సర్టిఫికెట్, 2025 -26 సంవత్సరానికి



సంబంధించి ఈ డబ్ల్యూఎస్ సర్టిఫికెట్ తదితర ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలు సమర్పించాలన్నారు. ఆగస్టు 4వ తేదీ లోపు కళాశాలకు ఇవన్నీ సమర్పించాల్సి ఉందన్నారు. దీంతోపాటు స్పాట్ అడ్మిషన్లు పొందేవారు ఓసి,బిసి విద్యార్థులు ట్యూషన్ ఫీజు 4700, దరఖాస్తు ఫీజు 400, రిజిస్ట్రేషన్ ఫీజు 750 రూపాయలు చెల్లించాల్సి ఉండగా, ఎస్సీ ఎస్టీ విద్యార్థులైతే ట్యూషన్ ఫీజు 4700,దరఖాస్తు ఫీజు 200, రిజిస్ట్రేషన్ ఫీజు 250 రూపాయలు చెల్లించాలని ఆమె వివరించారు.ఆగస్టు ఐదవ తేదీన ఉదయం 9 గంటల నుంచి స్పాట్ అడ్మిషన్లు జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## కూటమి ప్రభుత్వంలోనే పేదల సంక్షేమానికే ప్రాధాన్యం:తెదేపా

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెదనపర్తి రాజగోపాల్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు దొడ్డగ వెంకటరమణయ్య,సుంకర కృష్ణ యాదవ్‌లు తెలిపారు. గురువారం మొలకలపూడిలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్థానిక అధికారులతో కలిసి పండుగ వాతావరణంలో పింఛన్లను పంపిణీ చేశారు. వృద్ధులు, వికలాంగులు, ఆయా పింఛన్ల లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి పనిచేస్తోందన్నారు. పేద, బలహీన వర్గాలు గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు ప్రభుత్వం నిజాయితీ, నిబద్ధతతో పాలన కొనసాగిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అపార అనుభవంతో పరిపాలనను సమర్థవంతంగా నడిపిస్తున్నారని కూడా ఈ సందర్భంగా వివరించారు.



# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల సాధనే లక్ష్యంగా పని చేస్తున్నాం

## - ఏపీ సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం సహకరిస్తున్న తీరు అభినందనీయం
## - ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రయోజనాల సాధనే లక్ష్యంగా.. ఏపీ కూటమి ఎంపీల బృందం పనిచేస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ...ఏ.పీ. సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం.., శాఖల వారీగా..అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో కొనియాడారు. ఇదే మోడీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు.., ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో చిత్తూరు పార్లమెంట్ ను ప్రగతి పథం వైపు అడుగులేయించాలన్నదే తన సంకల్పమన్నారు. ఈ నేపథ్యంలోనే లోకసభలో ఏపీ కూటమి ఎంపీల బృందం తమ వాణిని వినిపిస్తోందన్నారు. ఏరోస్పేస్ ఇండస్ట్రీ, స్పేస్ సిటీ, పోలవరం–బనకచర్ల, హంద్రీనీవాకు సంబంధించిన అంశాలను పార్లమెంటులో లేవనెత్తి.., కార్యరూపం దాల్చేవిధంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు, అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు వంటి విషయాలను ఎన్డీఏ సర్కార్ ముందుంచి, ఫలితాలను రాబట్టే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. అమరావతి అభివృద్ధికి సహకారం..,, మామిడిరైతుల సమస్యకు పరిష్కారమైన మార్గమైన మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్ ను కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, మామిడి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు, వారి కలను సాకారం చేసే దిశగా కృషి చేస్తున్నట్లు చిత్తూరు ఎంపీ వివరించారు.

# శ్రీకాళహస్తిలో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణంలో వివిధ వార్డులలో సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొద్దుల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని ప్రతి పేదవాడి గడపకు చేరుస్తుందని పెన్షన్ల పంపిణీలో ఎటువంటి జాప్యం లేకుండా ప్రతి నెల 1వ తారీకు ఇంటి వద్దకే పెన్షన్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలియజేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో 300 కొత్త పెన్షన్లు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే నెలవెల విజయశ్రీతో కలిసి

# పెన్షన్ల పంపిణీ చేసిన కలెక్టర్ వెంకటేశ్వర్

తడ, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా...ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్ళి క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం తడ మండలం ఇరకం గ్రామం నందు ఎమ్మెల్యే డాక్టర్ నెలవెల విజయశ్రీ తో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారుల వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో సచివాలయ సిబ్బంది ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు. ఆగస్టు నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల ను 2,63,743 మంది ఫించన్ దారులకు సుమారు 113.15 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ లబ్బిదారులకు పెన్షన్ లను అందజేస్తూ పెన్షన్లు అందిస్తున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల ఒకటవ తేదీన మీ ఇంటి వద్ద కు వచ్చి పెన్షన్ల పంపిణీ చేస్తున్నారా అని లబ్ధిదారులను అడిగారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే తమ ఇంటి వద్దకు వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఫించన్లు తమకు ఆర్థికంగా భరోసా ఉందని కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్ డి ఓ కిరణ్మయి, డి ఆర్ డి ఎ పి డి శోభన్ బాబు, సచివాలయం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

# పండగలా ఫింఛన్ల పంపిణీ

## – పాల్గొన్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పి.ఎస్. మునిరత్నం

**కుప్పం, మేజర్‌న్యూస్:** అర్హులైన పేదలందరికీ పింఛన్లు మంజూరు చేసి వారి జీవితాల్లో ఆనందాన్ని చూడడమే సిఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నంలు పేర్కొన్నారు. కుప్పం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా పింఛన్లు మంజూరైన వృద్ధులు,వికలాంగులు, వితంతువులకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ చేతులమీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబు నాయుడు అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లను మంజూరు చేసి ఎందరో జీవితాల్లో సంతోషాన్ని నింపారన్నారు. ప్రతి నెల 1వ తేదీ ఉదయాన్నే అవ్వ తాతలకు పింఛని అందిస్తున్నారాని నూతనంగా మంజూరైన పింఛన్లను శుక్రవారం నాడు కుప్పం మున్సిపాలిటీ కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కమిషన్ శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, కౌన్సిలర్లు జాకీర్ బాషా, సోము శేఖర్, సురేష్ కుమార్, కస్తూరి వేలు, జానసేన పార్టీ నరేష్, గిరి, నరేష్, వినయ్, ఇర్ఫాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఒకే కుటుంబంలో ఇద్దరు పోలీసులు

## - పట్టుబట్టి విజయం సాధించిన అక్కా తమ్ముడు





**పెనుమూరు మేజర్‌న్యూస్:** నేటి పోటీ ప్రపంచంలో ఒకే కుటుంబానికి చెందిన అక్క తమ్ముడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించే ఔరా అనిపించారు. పెనుమూరు మండలం కామచిన్నయ్య పల్లి పంచాయతీ పరిధిలోని కే గొల్లపల్లి గ్రామానికి చెందిన కే చంగల్ రాయలు జగద దంపతుల సంతానం కుమార్తె రేవతి, కుమారుడు తిరుమలయ్యలు వీరి జీవనంపాధి కోసం చంగల్ రాయులు మొదటి నుంచే వ్యవసాయ పనులు చేస్తూ జీవన సాగిస్తున్నాడు. అయితే తన ఇద్దరు పిల్లలను మంచి భవిష్యత్తును కల్పించాలన్న దృక్పథంతో ఎంతో కష్టాలతో పిల్లలను ఉన్నత చదువులు చదివించారు. కుమారుడు తిరుమలయ్య కర్నూల్ లోని బీటెక్ పూర్తి చేశాడు. అయితే అప్పటినుండి అక్క తమ్ముడు ఇద్దరు చదువు పట్ల ఉన్నత స్థాయి చదువులను చదవడంతోపాటు ప్రభుత్వఉద్యోగాన్ని సాధించాలన్న సంకల్పంతో2021 సంవత్సరం2022 సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి కష్టపడ్డారు. తమ కష్టాన్ని చూసిన మేనమామలు వెంకటేష్, కన్నయ్యలు ప్రోత్సాహంతో నేడు విడుదలైన పోలీస్ కానిస్టేబుల్స్ ఉద్యోగ ఫలితాలలో తమ ప్రతిభను కనబరిచామని, తండ్రి ఆశయాలకు నెరవేర్చి తమ లక్ష్యాలను అధిగమించామని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# కబ్జా దారుల నుంచి మా ఇంటిని కాపాడండి : ఎస్పికి భాధితుడు వినతి

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** తిరుమలలో ఉన్న మా ఇంటిలోకి దౌర్జన్యంగా ప్రవేశించి, కబ్జా చేసి చేసిన వారి నుంచి మా ఇంటిని కాపాడే తమకు స్వాధీనం చేయాలని తిరుపతికి చెందిన బాధితుడు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకి విన్నవించారు. తిరుపతి పోలీస్ పెరడ్ గ్రౌండ్లో ఎస్పీ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన బాధితుడు ఆర్. సుదీర్ మాట్లాడుతూ తిరుమల శ్రీవారి ఆలయం సమీపంలో ఉన్న సాదూరుమఠం సందులో ఉన్న మమల్ని టిటిడి పునరావాసం కింద ఆర్బి సెంటర్ ను నిర్మించి 1977 సంవత్సరంలో ఆర్‌ఓ సి.నెం. S3/9968/74, తేది 11.02. 1977 (14/156) ఇంటిని కేటాయించింది. ఈ ఇంటి కేటాయింపులో మానాన్న ఆర్. క్రిష్ణయ్య (లేట్) కు వయస్సు తక్కువగా ఉందని, మా నాన్నకు అక్క అయిన కె.సుబ్బరత్మమ్మ పేరుపై టిటిడి అధికారులు ప్రోసిడింగ్ ఇచ్చి అలాటిమెంట్ ఇచ్చారు. నాకు వరసకు అత్త అయిన కె.సుబ్బరత్మమ్మకు పిల్లలు లేరు. మేమందరం కలిసి ఒకే ఇంటిలో ఉమ్మడి కుటుంబముగా నివాసమున్నాము. మా అత్త సుబ్బరత్నమ్మ ఆరోగ్యం క్షీణించింది, ఆమె చివరి రోజు వరకు అన్ని మేమై చూసుకున్నాం. చివరగా ఆమె తదనంతరం, ఆమెకు టిటిడి ద్వారా వచ్చిన ఇంటికి వారసులుగా ఆర్.సుధీర్ అయిన నన్ను మా "నాన్నకు చెల్లెలు కుమారుడైన శ్రీధర్ పేర్లపై 12-10-2011న వీలునామా రాసి ఇచ్చి ఆమె మరణించిందని తెలిపారు. మా అత్త సుబ్బరత్నమ్మ మరణానంతరం ఆ ఇంటిని ఆరు నెలల పాటు మూసివేయాలని కుటుంబ సభ్యులమంతా నిర్ణయించి తాళం వేయడం జరిగింది. అయితే మా నాన్నకు చెల్లెలు అయిన జయమ్మ కుమార్తె విజయలక్ష్మీ, ఆమె భర్త నాగభూషణం అలియాస్ టోకీ(టిటిడి విశ్రాంత ఉద్యోగి) మా అత్త సుబ్బరత్నమ్మకు కుమార్తెను అని చెప్పుకుంటూ మూసి ఉంచిన మా ఇంటిలో దౌర్జన్యంగా ఆక్రమించి తిష్ట వేశారు. నాకు సమాచారం అందడంతో తిరుమలకు వెళ్లి నా వద్ద ఉన్న ఒరిజినల్ డాక్యుమెంట్లను అధికారులకు చూపించి మా పేర్లను నమోదు చేయించుకోవడం జరిగింది. దౌర్జన్యంగా మాకు చెందిన ఆర్ బి సెంటర్ 14/156 ఇంటిలో తిష్టవేసిన విజయలక్ష్మి, ఆమె భర్త నాగభూషణం అలియాస్ టోకీ, విజయలక్ష్మి అమ్మ జయమ్మపై చట్ట పరంగా చర్యలు తీసుకుని, మా ఇంటిని తిరిగి మా స్వాధీన పరచాలని ఈ సందర్భంగా బాధితుడు సుధీర్ ఎస్ పిని వేడుకున్నారు. స్పందించిన ఎస్పీ తమ పరిధి మేరకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.





# టీటీడీకి రూ.25 లక్షలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** హైదరాబాద్ కు చెందిన పి.శ్రీకాంత్ అనే భక్తుడు శుక్రవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.25 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈఓ వెంకయ్యచౌదరికి విరాళం డీడీని అందజేశారు.

# ఎస్‌జిఎస్ క్యాంటీన్‌లో గుట్కాలు విక్రయం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీగోవిందరాజు స్వామి ఆర్ట్స్ కళాశాల క్యాంటీన్లో సిగరెట్లు, గుట్కాలు విక్రయం దారుణమని భారతీయ దళిత విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు యుగంధర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం దళిత సంఘాల నాయకులతో కలిసి ఆయన కళాశాలలోని క్యాంటీన్ ను సందర్శించి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ కు వినతి అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవలే కళాశాలకు చెందిన విద్యార్థులు మత్తుపదార్థాలకు అలవాటు బట్టబయలు అయిందన్నారు. కానీ సాక్షాత్తు కళాశాల క్యాంటిన్ లో ఇలాంటి మత్తుపదార్థాలను విక్రయిస్తూ విద్యార్థులను పెడదోవపట్టించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే టీటీడీ అధికారులు, ప్రిన్సిపల్ చర్యలు తీసుకోకపోతో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు విద్యార్థి నాయకుడు సుకుమారు, వాల్మీకి విద్యార్థి నాయకురాలు వినుత, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పులికాట్ సరస్సులో ఉన్న ఇరకం దీవికి ఎంతో ప్రత్యేకత ఉంది

**- ఇరకం గ్రామం నందు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీతో కలిసి గ్రామ సభ నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**



**తడ, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఇరకం గ్రామం నందు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సూళ్లూరుపేట ఎంఎల్ఏ డా "నెలవెల విజయశ్రీ తో కలిసి అక్కడి ప్రజలతో గ్రామ సభ నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం తడ మండలం పులికాట్ సరస్సులో ఉన్నటువంటి ఇరకం దీవి కి ఎంతో ప్రత్యేకత ఉందని, టూరిజం కి ఎక్కువ అవకాశం ఉన్నటువంటి దీవి అని అన్నారు. స్వాతంత్రం వచ్చిన సుమారు 70,80 సంవత్సరాల నుండి కూడా ఇక్కడ చాలా కుటుంబాలు ముఖ్యంగా మత్స్యకారులు, ఎస్సీలు, ఎస్టీలు, మొదలియార్లు వేట, సాగు వంటి వాటిలో జీవనాధారం చేసుకుంటూ జీవిస్తున్నారని అన్నారు. వాళ్ల అభిప్రాయానికి అనుగుణంగానే ప్రభుత్వం వారందరికీ కూడా తడ మండలంలో ఒక్కొక్కరికి 2.50 సెంటుల చొప్పున భూమిని చూడడం జరిగిందన్నారు. వీరందరికీ పట్టాలు కూడా ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆగస్టు 15 నాటికి అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ సభలో మిగిలిన ఎస్సీ ఎస్టీ కుటుంబాలు కూడా వారికి అక్కడే ఇళ్ల స్థలాలు ఇస్తే బాగుంటుందని అడుగగా వారందరికీ కూడా తడలోనే ఇల్లు ఇస్తామని అన్నారు. మనం ఏదైతే కొత్తగా ఇవ్వాల్సిన వితంతు పింఛన్లు ఉన్నాయో అవి కూడా ఈ రోజున రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా అందజేయడం జరిగిందని తెలిపారు. శనివారం అన్నదాత సుఖీభవ కార్యక్రమం జిల్లాలో జరుపుకోనున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల పరిధిలో అన్ని రైతు సేవా కేంద్రాలలో రేపు మొదటి విడత అన్నదాత సుఖీభవ డబ్బు అందరి ఖాతాల్లో జమ కాబోతున్నదని తెలిపారు. మొత్తం ఏడాదికి మూడు విడతలలో 20,000గా అందివ్వనున్నారని, అందులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి మొదటి విడతగా రేపు రూ.7 వేలు వారి ఖాతాలకు జమ కానున్నదని తెలిపారు. ఇరకం దీవి నందు ఏపీ టీడీసి ద్వారా 18 ఎకరాలు గుర్తించి 18 రూములు, ప్లే ఏరియా అంతా సిద్ధం చేస్తున్నామని నేడు గౌరవ ఎమ్మెల్యే గారు,నేను ఇప్పుడే పరిశీలించి రావడం జరిగిందని ప్రస్తుతం 3 రూములు ఏర్పాటు అయ్యాయని మిగిలిన 15 రూములు కూడా వచ్చే ఫ్లెమింగో ఫెస్టివల్ నాటికి ఏర్పాటయ్యాలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా బోటింగ్ ప్లాట్ఫారం రెండు వారాల్లో సాంక్షన్ చేసి ఇరకం దేవుని సందర్శించడానికి సులభతరం చేసే విధంగా స్పీడ్ బోట్లను ఏర్పాటు చేయనున్నామని అన్నారు. దీని ద్వారా 15 నిమిషాలలో ఈ దీవిని చేరుకోవచ్చునని అన్నారు. ఇరకం దీవిలో సుమారుగా 95 ఎకరాల ల్యాండ్ టూరిజం వారికి ఇవ్వడం జరిగిందని దాన్ని కూడా అభివృద్ధి చేసి కోనసీమ జిల్లాల్లో ఉన్నటువంటి రిసార్ట్స్ లాగా ఇక్కడ కూడా యాత్రికులను



ఆకట్టుకునేలా రిసార్ట్స్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. మహేంద్ర క్లబ్ రిసార్ట్స్ వారు కూడా ఇక్కడ ల్యాండ్స్ గుర్తించడం జరిగిందని వారితో పాటు చాలా మంది ఇక్కడ ల్యాండ్ తీసుకోవడానికి ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈరోజు 1వ తారీకు కావడంతో ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ సమక్షంలో ఇరకం దేవికి విచ్చేసి ప్రజలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందిస్తున్నామని, ఇరకం దేవి ప్రజలు స్కూలుకి వెళ్లాలన్న హాస్పిటల్ కి వెళ్ళాలి అన్న బోటులో ప్రయాణించి చాలా దూరం వెళ్లాల్సి ఉంటుందని, ఇక్కడ మరిన్ని మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి వారికి పూడి కుప్పంలో గతంలో 2.5 సెంటు స్థలాన్ని కేటాయించగా వైసీపీ ప్రభుత్వం అడ్డు తగిలి కోర్టులో వేయడం జరిగిందని ఇవాళ కోర్టులో క్లియరెన్స్ రావడంతో వారికి పూడి కుప్పంలో 172 మందికి 2.5 సెంటు స్థలాన్ని కేటాయించామని తెలిపారు. ఇంటి స్థలాలు రావడంలో కృషిచేసిన జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ అనగాని సత్య ప్రసాద్‌కి, కలెక్టర్‌కి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. ఇరకం ప్రజలకు మంచి రోజులు వచ్చాయని ఇక్కడి నుంచి పూడికుప్పానికి వెళ్లవలసిన వారందరూ కూడా వారి జీవనాధారం సాగించడానికి వారికి అక్కడ కూడా మార్గాలు చూపుతామని అందుకు తగిన ప్రణాళికలు కూడా తయారు చేసుకున్నామన్నారు. త్వరలోనే వారందరికీ కూడా ఇళ్ల పట్టాలను అందించడం జరుగుతుందని. చాలామందికి పెన్షన్లు అందలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వారు సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఎన్నో రకాలుగా మన నియోజకవర్గానికి కలెక్టర్ గారు స్పందిస్తూ మేలు చేసేలా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శరత్ బాబు, ఎంఈఓ మల్లికార్జునరావు, ఏఈ మురళీ, ఎంపీడీవో శేఖర్ నాయక్, అన్నీ ప్రభుత్వ శాఖల అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలి

**- నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక పరిధిలో ఎన్టీఆర్ హౌసింగ్ గృహ నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ హౌసింగ్ అధికారులు, అమినిటీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం నగర పాలక కార్యాలయంలో ఎన్టీఆర్ హౌసింగ్ గృహ నిర్మాణాలపై హౌసింగ్ ఏఈ శ్రీధర్, ఏఈ లోకేష్, అమినిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. నగర పాలక పరిధి లోని ఎన్టీఆర్ కాలనీల్లో, లేఔట్లలో పెండింగ్లో ఉన్న గృహ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయించాలన్నారు. వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులు, గుత్తేదారులతో మాట్లాడి నిర్మాణ పనులు వేగంగా జరగేలా చూడాలన్నారు. అమినిటీ కార్యదర్శులు లేఅవుట్లను సందర్శించి పనులు వేగవంతం జరిగేలా సమన్వయం చేయాలన్నారు. వారంతపు లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కుప్పంలో వైసీపీకి భారీ షాక్

**- వైసీపీ నుండి 67 కుటుంబాలు టీడీపీలోకి చేరిక**
**- రాబోయే ఆరు నెలల్లో కొత్తపేట రూపు రేఖలు మారుతాయి**
**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.కుప్పం మున్సిపాలిటీ పరిధిలో కొత్తపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ అప్పు ముఖేష్ ఆధ్వర్యంలో శుక్రవారం 67 కుటుంబాలు వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినారు.వారిని ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజలు అమితమైన ప్రేమ అభిమానాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన చూపుతున్నారని..ఆయన కూడా దానికి రెట్టింపు స్థాయిలో కుప్పం ప్రజలపై అమితమైన ప్రేమ పెట్టుకున్నార న్నారు. ఆయన చేస్తున్న అభివృద్ధిని చూసి శుక్రవారం కొత్తపేటలో ఇంతమంది పార్టీలోకి చేరడం శుభ సూచికమని అభివృద్ధి, ప్రశాంతత, అవినీతి లేని పాలన కోరుకునే ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడుతో నడవాలని పిలుపునిచ్చారు. రాబోయే ఆరు నెలల్లో కొత్తపేట రూపు రేఖలు మారుతాయని పేర్కొన్నారున్నారు. కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, మున్సిపల్ అధ్యక్షులు రాజకుమార్, సీనియర్ నాయకులు గోపీనాథ్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, మంజునాథ్, కొత్తపేట ఇంచార్జ్ అప్పు ముకేష్, టిఎన్ఎస్ఎఫ్ మునియప్ప, డాక్టర్ సుధీర్, మహేంద్ర, తిరుమగళ్, వార్డు పార్టీ అధ్యక్షులు మురళి, లోకేష్, సుకుమార్, బూత్ ఇన్చార్జులు కృష్ణ, రాహుల్, సురేష్, ఉదయ్ కుమార్ మహిళలు త్రిలోక్ భాగ్యలక్ష్మి, సుగుణమ్మ, తిరుమగల్ పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బొజ్జల భూమి పూజలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి భూమి పూజలు, శంకుస్థాపనలు చేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులలో భాగంగా కీర్తిశేషులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఆలోచన ప్రకారం వారు చేసిన ప్రతిపాదనకు సంబం ధించి నేడు వారి తనయులు బొజ్జల సుధీర్ రెడ్డి శివం టు శివం రోడ్డు నిర్మాణానికి 19 కోట్లు రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగింది. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కైలాసగిరి గిరి ప్రద క్షిణ రెండవ దశ గిరి ప్రదక్షిణ రోడ్డు నిర్మాణానికి రూ.7 కోట్ల నిధులతో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో టీ బాపిరెడ్డి. తెలుగుదేశం పార్టీ నాయకులు జి విజయ్ కుమార్. రంగినేని చెంచయ్య నాయుడు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# నూతనంగా మాంజూరైన వితంతు పింఛన్లు పంపిణీ

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలో నూతనంగా మంజూరన వితంతు పింఛన్లను తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ గ్రామాన జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం డిసెంబర్ 2023 నుంచి గత నెల వరకు పింఛన్ తీసుకుంటూ భర్త చని పోయిన మహిళలకు ఎప్పటికప్పుడు వితంతు పింఛన్లు మంజూరు చేస్తోంది. అందులో భాగంగా ఆగష్టు 1న పంపిణీ చేసిన వితంతు(నూతన) పింఛన్లలో మండలంలో దాదాపు 245 మంజూరైనట్లు మండల సిబ్బంది తెలిపారు. వల్లిపేడులో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నందకుమార్, బండి మురళి జనసేన నాయకులు పోలుబోయిన మురళి సచివాలయ సిబ్బంది లబ్దిదారులు ఉన్నారు.

# అక్రమ నిర్మాణాలు చేపడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోండి

**- కలెక్టర్, ఆర్డిఓలకు బాధితుల విజ్ఞప్తి**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తన పల్లి మెయిన్ రోడ్డు స్వర్ణముఖి నదిపై అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని తన పల్లి ప్రజలు కలెక్టర్ ఆర్డీవోకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బాధిత తన పల్లి గ్రామ ప్రజలు మాట్లాడుతూ తన పల్లి మెయిన్ రోడ్డు సమీపంలోని శ్రీ చైతన్య కాలేజ్ వద్ద కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా స్వర్ణముఖి నదిపై ప్రధాన రోడ్డు మార్గంలో ఎటువంటి అనుమతులు లేకుండా పెద్ద పైపులు పెట్టి మట్టితో నింపి రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారు. ఈ నిర్మాణం వల్ల నది ప్రవాహం ఎక్కువైతే మా గ్రామాలు ఆ నీటి ప్రవాహంలో కొట్టుకొని పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మా గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించి పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కలెక్టర్ ఆర్డీవో సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై తగిన చర్యలు తీసుకొని తన పల్లి మెయిన్ రోడ్డు భద్రతకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తన పల్లి గ్రామ బాధిత ప్రజలు ఉన్నారు.







## ఎమ్మెల్యేను కలసిన రెడ్డి అభ్యుదయ సంక్షేమ సంఘం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గంలో రెడ్డి అభ్యుదయ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం సలహాదారు రెడ్డి వారి అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డిని ఆయన కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు ఏ.జయరాం రెడ్డి (పెద్దవెలుగుటూరు) ఉపాధ్యక్షులు 1) రవిచంద్ర రెడ్డి (కీలపట్ల) 2) చంద్రారెడ్డి (వి. కోట సి.ఎల్లగరం) జనరల్ సెక్రటరీ వెంకటముని రెడ్డి (నక్కపల్లి) జాయింట్ సెక్రటరీ:1)వేమారెడ్డి (ముదరంపల్లి) 2) గంగాధర్ రెడ్డి ( తాతిరెడ్డిపల్లి ) కోశాధికారి పి.మల్లీశ్వర్ రెడ్డి (కాప్పల్లి) వీఆర్ ఓ ఎన్.శీను రెడ్డి (జరవారిపల్లి)వి.మంజునాథ్ రెడ్డి (కంచిరెడ్డి పల్లి)అడ్వైజర్:1)బి ఎం కిషోర్ గౌడు ( బైరెడ్డిపల్లి) 2) ఆర్.అమరనాథరెడ్డి (గంగవరం)3) ఎన్.ప్రతాప్ రెడ్డి (ఏడూరు)4) ఏ.ఎం.రంగనాథ్ (వి.కోట)5) ఆర్. సుబ్రహ్మణ్యం రెడ్డి (పెద్ద పంజణి)గౌరవ అధ్యక్షులు : ఎస్. నాగరాజ రెడ్డి (ముసళ్ళమడుగు)2) రవి కుమార్ రెడ్డి (ఇల్లూరు)వీరితో పాటు 25మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి,ఇల్లూరు అమరనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వెండుగంపల్లి పంచాయతీలో కొత్తగా వితంతు మహిళలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని కుప్పం మండలం కో క్లస్టర్ ఇంచార్జి వెడి తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు స్థానిక నాయకులు, యూనిట్ ఇంచార్జ్ రమేష్, వెండుగంపల్లి సర్పంచ్ అభ్యర్థి మురుగేష్ (జిఎంఎస్), పంచాయతీ పార్టీ అధ్యక్షులు రామచంద్ర లు పాల్గొన్నారు.

## మాతమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తిరుపతి గ్రామీణ మండలంలోని చిగురువాడ పంచాయతీ కొత్తూరు హరిజనవాడ లో వెలసిన శ్రీ మాతమ్మ కొలుపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం తపస్సు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. అమ్మవారికి చిగురువాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వార్తాల శివ యాదవ్ కుటుంబ సభ్యులు సాంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి తమ సొంత నిధులు రూ.50 వేలు పినపెద్ద వెంకటరామయ్య, పెద్దలు జయరామయ్య లకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిరంతరం తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. అలాగే ప్రతి సంవత్సరం నిర్వహించే అమ్మవారి కొలుపు ఉత్సవాల్లో పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా ఎంచుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులుయాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరామయ్య, మల్లీశ్వర్ రెడ్డి, నాగరాజు యాదవ్, మునస్వామి, భాస్కర్ యాదవ్, నరేంద్ర, బాల, రఫీ, రుద్రయ్య, బాబి, హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ విప్‌చే రైతులకు అన్నదాత సుఖీభవ మొదటి విడత నిధులు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధిదారులకు రూ.7000లు పంపిణీ చేయనున్నట్లు, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో రైతులతో ముఖాముఖి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని కావున ప్రతి రైతు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు చంగల్రాయ్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ పంచాయతీలలో వివిధ పార్టీ పదవులు పొందిన నాయకులు, రైతులు, కార్యకర్తలు, కూటమి ప్రభుత్వ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## గ్రామాభివృద్ధికి సెక్రటరీ సూచనలు, సలహాలు ఎంతైనా అవసరం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తుమ్మలగుంట గ్రామ పంచాయితీ అభివృద్ధికి సెక్రటరీ సూచనలు, సలహాలు ఎంతైనా అవసరమని గ్రామ కమిటి అధ్యక్షులు భరత్ కుమార్ రెడ్డి (బాను), వార్డు మెంబర్లు రాధారాయల్, గురవారెడ్డి, టీడీపీ సీనియర్ నేత, చంద్రగిరి యూనిట్ ఇన్చార్జి బిరుదాల సిద్దారెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం తిరుపతిలో వారు మీడియాతో మాట్లాడారు. పంచాయితీలో శుక్రవారం గ్రామ సభ జరిగిందన్నారు. అ గ్రామ సభలో సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీలకే కాకుండా గ్రామ స్థాయిలో జరిగే సభలకు, సమావేశాలకు తమకు కూడా ప్రోటోకాల్స్ ఇవ్వాలని కోరారు. పార్టీలకు అతీతంగా తుమ్మలగుంటు పంచాయితీని అభివృద్ధి చేద్దామన్నారు.

# జిల్లాలో ఆయుష్ సేవలను మరింత బలోపేతం చేయాలి - ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆయుష్ వ్యవస్థల అభివృద్ధి, ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాల గురించి ఎంపీ మద్దిల గురుమూర్తి శుక్రవారం పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని వివరాలు కోరారు. ఇందుకు కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ సమాధానం ఇచ్చారు. ప్రజా ఆరోగ్యం రాష్ట్రాల పరిధిలోకి వస్తుందని, ఆయుష్ రంగంలో అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాల్సిన అవసరం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ ఆయుష్ మిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల తీసుకునే చర్యలకు అన్ని విధాలుగా సహాయం అందిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా గత ఐదు సంవత్సరాల్లో రూ.28.82 కోట్ల మేర కేంద్ర నిధులు విడుదలైనట్టు మంత్రి తెలిపారు. ఈ నిధులతో కాకినాడ, విశాఖపట్నంలో రెండు 50 పడకల సమీకృత ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం లభించిందని, మరో నాలుగు ఆయుష్ ఆసుపత్రుల మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం మద్దతు ఇచ్చినట్టు చెప్పారు. అదే సమయంలో ఐదు ఆయుష్ ప్రజా ఆరోగ్య కార్యక్రమాలకు కూడా సహకారం అందించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 126 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, 92 కో-లొకేటెడ్ ఆయుష్ కేంద్రాల్లో ప్రతి సంవత్సరం ముఖ్యమైన ఆయుష్ మందుల సరఫరాకు కేంద్రం ద్వారా మద్దతు లభించిందని మంత్రి వివరించారు. అంతేకాక, ఒక కొత్త ఆయుష్ విద్యాసంస్థ ఏర్పాటుతో పాటు, రెండు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహాయం అందించామని తెలిపారు. జిల్లాలోని చెంగనగుంట రూ.9.08 లక్షలు, కురుగొండ రూ.8.62 లక్షలు, మోమిడి రూ.8.01 లక్షలు, మంగళం ప్రాజెక్టుకు రూ.8.29 లక్షల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు.

## మలేషియా వర్సిటీతో మహిళ కళాశాల ఒప్పందం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** యూనివర్సిటీ ఆఫ్ మలేషియా తెరెంగ్గానుతో శ్రీపద్మావతి మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల మధ్య విద్యాభివృద్ధిపై ప్రతిష్టాత్మక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు శుక్రవారం కళాశాల బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ సి.నారాయణమ్మ, బయోటెక్నాలజీ విభాగాధిపతి డా.సి.భువనేశ్వరితో కలసి మలేషియా వర్సిటీ ఫిషరీస్ అండ్ ఫుడ్ సైన్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ మన్సూర్ ఇస్మాయిల్ షేక్ ఒప్పందపు పత్రాలను మార్చుకున్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్య, పరిశోధన, సాంస్కృతిక అంశాలతో పాటు విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలపై పరస్పర సహకారం అందిపుచ్చుకునేందుకు ఎంఓయూ కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ సి భువనేశ్వరి, అధ్యాపకులు విద్యార్థులు ఉన్నారు.



## ఎంపీటీసీ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి

**- రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం**



**రామకుప్పం, మేజర్‌న్యూస్:** త్వరలో జర గనున్న రామకుప్పం మండలం మణిం ద్రం పంచాయతీ ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిర త్నం, కడ అడ్వైసింగ్ కమిటీ మెంబర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ చేరికలు విభాగం అధ్యక్షుడు డాక్టర్ సురేష్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం వారు రామకుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నేతల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృ తంగా తీసుకెళ్లి రానున్న అన్ని ఎన్నికల్లో టీడీపీ ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ననియల తండాకు చెందిన వైకాపా కార్యకర్త నాగరాజు నాయక్ టీడీపీలో చేరారు. ఆయనకు కండువా కప్పి తెదేపాలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో రామకుప్పం మండల ముఖ్య టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలివారి పల్లెలో పెన్షన్లు పంపిణీ



**పాకాల, మేజర్ న్యూస్:** మండలంలోని కావలి వారి పల్లి పంచాయతీలో శుక్రవారం పంచాయతీ పరిధిలో ముగ్గురికి కొత్త పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ ఫలాలను అందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో పూజలు

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకుని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జగదీష్ మహిళలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆటోమ్యుటేషన్



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభు త్వం ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రా రంభించిన ఆటో మ్యుటేషన్ విధానంపై శుక్రవారం చిత్తూరు గిరింపేటలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ పీవీఆర్ మూర్తి, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్‌లు పరిశీ లించారు. ఖాళీ స్థలం రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఆటో మ్యుటే షన్‌ను పూర్తిచేయాలని మున్సిపల్ రెవిన్యూ అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. నూతన విధానంపై అధికారులు అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్వో గోపాల కృష్ణ వర్మ, ఆర్ఐలు, సబ్ రిజిస్ట్రార్‌లు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

## జాయింట్ సబ్ రిజిస్ట్రార్ అహ్మద్‌కు అభినందన



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ శెలవులో ఉన్న కారణంగా జాయింట్ సబ్ రిజిస్టర్ ఎస్ కె అహ్మద్ బాషా బాధ్యతలు తీసుకుని రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సకాలంలో కార్యాలయ సిబ్బందితో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేసి పంపుతుండడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందనలు తెలుపుతున్నారు.

## చాముండేశ్వరి దేవికి ప్రత్యేక అభిషేక పూజలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తూర్పు మొగశాలలో జెట్టి వంశస్తుల ఆరాధ్య దైవం శ్రీ చాముండేశ్వరి దేవికి శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఉదయమే అమ్మవారికి సుగంధ ద్రవ్యలు పసుపు కుంకుమ పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళ భక్తులు అమ్మవారికి నిమ్మకాయలతో దీపాలు వెలిగించి తమ మొక్కులు చెల్లించుకొన్నారు. మహిళలు అమ్మవారి కీర్తనలు ఆలపించి భక్తితో మంగళహరతులు పట్టారు అనంతరం ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు అమ్మవారి తీర్ధ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

## పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** పండుగ వాతావరణంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం కుప్పం మున్సిపల్ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. శుక్రవారం కుప్పం మున్సిపాలిటీ 21 బూత్ లో లబ్ధిదారులకి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి చేసి స్థానికంగా ఉన్న ప్రజల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకొని కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడుపల్లి మాజీ ఎంపీపీ జిఎం.రాజు,మాజీ ఎంపీటీసీ వేణు, జగదీష్, జమీర్ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



**చెక్కునత్తం పంచాయతీ పరిధిలో:** మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ పరిధిలో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్య దర్శి చెక్కునత్తం మణి ఆద్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలప్ప మరియు పింఛన్ లబ్దిదారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## నులిపురుగుల దినోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం కలెక్టరేట్ లోని ఆయన చాంబర్ నందు జాతీయ నులిపురుగుల దినోత్సవ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 1- 18 సంవత్సరముల లోపు పిల్లలందరికీ నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆర్ బి ఎస్ కే నోడల్ అధికారి డాక్టర్ గిరి, ప్రోగ్రాం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓం శక్తి ఆలయంలో అంబలి ఉత్సవం



**నగరి, మేజర్‌న్యూస్:** ఓం శక్తి ఆలయంలో ఆడి నెల మూడవ శుక్రవారం పర్వదినాన పట్టణము చెందిన మహిళా భక్తులు అనేకమంది గంజి అంబలి పోసి అమ్మవారి మొక్కుబడి తీర్చుకున్నారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో ఎరుపు వస్త్రములు ధరించి అంబలి గంజి పోసి ప్రత్యేక పూజలు చేశారు మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు ఆలయము నకు విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు నిర్వాహకులు విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు, వివిధ రకములైన చక్కెర పొంగల్, పులిహోర, పెరుగన్నం, మొదలైనవి ప్రసాదంగా పంపిణీ చేశారు. రాబోవు 8-8- 2025 శుక్రవారం ఆడి శుక్రవారం సందర్భంగా 405 మంది మహిళా భక్తులచే గంజి కలశాలతో ఉదయం 7 గంటలకు స్థానిక నగరి సూర్య జూనియర్ కళాశాల ఆవరణ నుండి మంగళ వాయిద్యం , బ్యాండ్ కళాకారులతో ఊరేగింపుగా నగరి ఆలయంలో చేరును భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందగలరని ప్రార్థన ఉదయం 9 గంటల నుండి నగరి పట్టణంలోని అందరూ ఓం శక్తి భక్తులు, స్థానిక భక్తులు గంజిని అమ్మవారికి సమర్పించవచ్చును.

## ఘనంగా ఆప్కో మెగా ఎగ్జిబిషన్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఆప్కో ఆధ్వర్యంలో ఆప్కో మెగా ఎగ్జిబిషన్ ను వీసీ ప్రొఫెసర్ ఉమ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత వస్త్రాలు భారత సంస్కృతి, సాంప్రదాయాలకు పత్రీక అన్నారు. వాటిని ప్రోత్సహించాలని సూచించారు. అందరూ చేనేత వస్త్రాలను ధరించేలా హ్యాండులూమ్ పవర్ వాక్ ను నిర్వహిస్తామన్నారు. ఈ నెల 7వ తేదీ వరకు 30శాతం డిస్కౌంట్ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని నగరప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆప్కో మెగా ఎగ్జిబిషన్ నేటి నుంచి ఆగస్టు ఏడో తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆప్కో మండల వాణిజ్య అధికారి యన్.కోటేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ రజిని, ప్రొఫెసర్ సావిత్రి, పీఆర్ఓ డాక్టర్ రజిని, చేనేత, జౌలిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## అలరించిన కౌరవ పాండవ జననం హరికథ గానం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎన్ ఆర్ కంపల్లి గ్రామంలో నిర్వహిస్తూ ఉన్న 59వ మహాభారత ఉత్సవాలలో రెండవ రోజు అయిన శక్రవారం జ్యోష్ణ హరికథ భాగవతారిణి కౌరవ పాండవ జననాన్ని చక్కగా గానం చేసి వినిపించారు. వేకువజామున అర్చకులు హరి ఆచారి బృందం ద్రౌపతి మాతతో పాటుగా శ్రీకృష్ణ పంచ పాండవులను సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య పూజలు ప్రారంభించారు. కర్నాల బావి నుంచి పవిత్ర జలాన్ని పంబలమళంతో సేకరించి అభిషేకం నిర్వహించారు. ధూపదీప నైవేద్యాల సమర్పించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సర్వ శాంతి హెూమం నిర్వహించారు. మధ్యాహ్నం మురళి హార్మోనియం, జ్ఞానేంద్ర రెడ్డి తబలా, సాయిరాం వయోలిన్ వాయిద్యాలు వాయిస్తుండగా జ్యోష్ణ భాగవతారిణి వీనులకు విందుగా హరికథ గానం చేశారు. రాత్రి శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి వారు పాండవ కౌరవ జననం ,విద్యాభ్యాసం పౌరాణిక సన్నివేశాలను నాటక రూపంలో ప్రదర్శించారు. మూడు పూటలా చంద్రగిరి మండలం భీమవరం గ్రామానికి చెందిన ఝాన్సీ దినకర్ నాయుడు కుటుంబం అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఎన్ రమేష్ , ఎం రవి కమార్ గ్రామస్తులు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేశారు.

## నరసింహారెడ్డి మృతి బాధాకరం-కృపా లక్ష్మి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని నల్లవెంగనపల్లి పంచాయతీ బాలకృష్ణాపురం గ్రామానికి చెందిన కామసాని నరసింహారెడ్డి మృతి బాధాకరమని గంగాధర్ నెల్లూరు వైసీపీ సమన్వయకర్త కృపా లక్ష్మి అన్నారు. మృతి చెందిన నరసింహారెడ్డి మండల వైసీపీ యువత అధ్యక్షులు కామసాని గణపతి రెడ్డి తాత కావడంతో శుక్రవారం నరసింహారెడ్డి మృతదేహానికి కృపా లక్ష్మి పూలమాలవేసి నివాళులర్పించారు. కృపా లక్ష్మి వెంట వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# వసతి గృహాల మురికి కుంపలా.? మురికి గుంపులుగా మరుగుదొడ్లు, మెస్‌లు

- గృహాల్లో వసతులు లేక దయనీయ పరిస్థితిలో విద్యార్థులు
- విద్యార్థుల వసతి గృహాలలో తక్షణమే అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలి
- డిఆర్ఓకి వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నేతలు వినతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా అన్ని బాల బాలికల ప్రభుత్వ వసతి గృహాలలో మెరుగైన సౌకర్యాలు లేక మురికి కుంపలుగా తయారయ్యారని వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి మండిపడ్డారు. గత నాలుగురోజు లుగా జిల్లాలో ప్రభుత్వ, సంక్షేమ వసతిగృహాలను సందర్శించిన సమస్యలతో కూడిన వినతిని శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి నర్సింహులును వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా కార్యవర్గ, నియోజకవర్గ, యూనివర్సిటీ, మండల అధ్యక్షులు భాను ప్రకాశ్ రెడ్డి, దినేష్ రెడ్డి, చంగల్ రెడ్డి, ప్రేమ్ కుమార్, కలసి విద్యార్థులకు సమస్యలు తెలిపి వినతిపత్రం ఇచ్చారు. విద్యార్థి నాయకులతో కలసి ఆయన మాట్లాడుతూ జిల్లా వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జిల్లాలోని పలు ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలను పరిశీలించామన్నారు. బడుగు బలహీన, పేద విద్యార్థులు ఉండే వసతి గృహాలు అత్యంత దారుణంగా ఉన్నాయని, మనుషులు నివసించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వం పెరిగిన ధరలకనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, విద్యార్థుల సంఖ్యకనుగుణంగా మరుగుదొడ్లు, బాత్ రూములు నిర్మించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం నాయకులు జస్వంత్ కుమార్‌రెడ్డి, మహమ్మద్ రఫీ, యశ్వంత్ కుమార్ రెడ్డి, హరిబాబు, ముని, వినోద్ కుమార్, ప్రదీప్ కుమార్, పార్థసారథి, శేషారెడ్డి పాల్గొన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన 'అక్షరధాం' ఆధ్యాత్మిక గురువులు



**సత్యవేడు మేజర్‌న్యూస్:** ఢిల్లీలోని ప్రముఖ అక్షరధాం స్వామినారాయణ్ ఆలయానికి చెందిన ఆధ్యాత్మిక గురువులు అక్షర్ ప్రేమ్, వినమ్రవదన్ శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. వీరికి సాదర స్వాగతం పలికిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలను వారికి వివరించారు. ప్రత్యేకించి శ్రీసిటీ పేరుకున్న ఆధ్యాత్మిక ప్రాధాన్యత గురించి హైలైట్ చేశారు. పర్యటనలో భాగంగా పారిశ్రామికవాడ పరిసరాలతో పాటు స్థానిక శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని, అక్కడ ఏర్పాటు చేసిన శ్రీసిటీ ఉద్యానవనాన్ని స్వామీజీలు సందర్శించారు. అక్కడ నుంచి డైకిన్ ఏసీ పరిశ్రమకు వెళ్లి సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు. దక్షణ భారతదేశంలో శ్రీసిటీ కేంద్రంగా స్వామినారాయణ్ ఆలయ నిర్మాణాన్ని చేపట్టాలని ఈ సందర్భంగా వారికి విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు పాపానాయుడుపేట విద్యార్థులు



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** జూలై 31వ తేదీన తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు సబ్ జూనియర్ జూడో జిల్లా స్థాయి ఎంపిక పోటీలు జరిగాయి. ఈ పోటీలలో జడ్పీహెచ్ఎస్ పాపానాయుడుపేట విద్యార్థినులు ముగ్గురు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు మూడు గోల్డ్ మెడల్స్, ఏడు సిల్వర్ మెడల్స్, మూడు బ్రాంజ్ సాధించారు. ఏడవ తరగతి విద్యార్థిని ఏం మనస్వి 28 కిలోల విభాగంలో బంగారు పతకం, కాజల్ ఏడవ తరగతి 32 కిలోల విభాగంలో బంగారు పతకం, టి యామిని ఎని మిదవ తరగతి 40 కిలోలు విభాగంలో బంగారు పతకం సాధించారు. రజత పతకాలు సాధించిన విద్యార్థులు, భార్గవి, ఎం.చందన, జి.లతిక 8వ తరగతి, జి.కార్తీక్ 7వ తరగతి. లోకేష్ 9వ తరగతి.కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులు, పి.దీపిక ఎనిమిదవ తరగతి తరుణ్ సాయి 9 వతరగతి విద్యార్థులు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు జి. మారయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యాయామ దర్శకులు అయినా పుష్పవాణిని ప్రధానోపాధ్యాయులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ పాల్గొని విజేతలైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా తల్లిపాలు వారోత్సవం



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు టౌన్ రంగాపురం అంగన్వాడి కేంద్రం నందు వర్కర్ చిలకమ్మ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాలు వారోత్సవం నిర్వహించినట్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ తల్లిపాలు వారోత్సవాలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ నజ్మా ముఖ్యఅతిథిగా హాజరై అక్కడ వచ్చిన గర్భవతులు బాలింతలతో మాట్లాడుతూ గర్భవతులు ప్రసవించిన గంట వ్యవధిలో బిడ్డకు మురుపాలు తాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనిలా, అంగన్వాడి హెల్పర్ పరిమళ, ఆశా వర్కర్ లతా, గర్భవతులు , బాలింతలు పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డకు శ్రేష్టం : పిడి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట ఐసిడిఎస్. ప్రాజెక్ట్ అధికారి జ్యోతి కిరణ్ ఆధుర్యంలో శుక్రవారం స్థానిక ప్రాజెక్ట్ కార్యాలయంలో ఆగష్టు 1 తే నుండి 7 వరకు అంగన్ వాడి కేంద్రాలలో నిర్వహించే తల్లి పాలు వారోత్సవాల పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి ఎ. వసంత బాయ్, ముఖ్య అధి దులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఒక గంట లోపల తల్లి ముర్రుపాలు పట్టించాలన్నారు. అంతే కాకుండ బిడ్డలకు బుడ్డిపాలు వద్దు తల్లి పాలే శ్రేష్టం అన్నారు. తల్లి పాలలో వ్యాధి నిరోధిక శక్తి అధికంగా ఉంటుందన్నారు. తల్లి పాలు యొక్క ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. తల్లి పాల వారోత్సవాలను ప్రతి అంగన్ వాడి కేంద్రాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వ హించి. తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి, సూపర్ వైజర్లు మనూష, అంకమ్మ, అంగన్ వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్లు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో సామాజిక పెన్షన్లు విడో పెన్షన్లను పట్నం తెలుగుదేశం యువ నేత మాజీ కౌన్సిలర్ నాగ మల్లి దుర్గాప్రసాద్, వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో 23 వవార్డులో ఇంటింటికి వెళ్లి పాత, కొత్త పెన్షన్లను ఇవ్వడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వికలాంగులకు, వితంతులకు, వృద్ధాప్యం ఉన్నవారికి పెన్షన్లు మంజూరు చేసి వారి కుటుంబానికి ఆసరాగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది. వార్డు నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతిలో సత్యవేడు టిడిపి నాయకుల సమావేశం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గ టిడిపి నాయకుల సమావేశం తిరుపతిలో జరిగింది. శుక్రవారం తిరుపతి కెఎస్ఆర్ కళ్యాణమండపంలో టిడిపి నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సత్యవేడు, నాగలాపురం, వరదయ్యపాలెం మండలాలకు సంబంధించిన టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ప్రధానంగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, నామినేట్ పదవుల భర్తీ, నూతన కార్యవర్గాలు ఎన్నిక వంటి పలు అంశాలపై శంకర్ రెడ్డి నాయకులతో సమాలోచనలు జరిపారు. తిరుపతిలో శుక్రవారం నిర్వహించిన సమావేశాలకు తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు. కొందరు తెలుగు తమ్ముళ్లు దీనిపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి విధానాల్లో టిడిపి శ్రేణులు పలువురు మార్పు కోసం ఎదురుచూస్తున్నారు. కనీసం ఇకనైనా టిడిపి పరంగా ముఖ్య సమావేశాలు సత్యవేడులో నిర్వహిస్తారు అన్నది వేచి చూడాల్సి ఉంది.

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ ముస్లిం కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశంలో సిడిపిఓ శోభారాణి మాట్లాడుతూ గర్భవతి కాన్పు అయినా వెంటనే బిడ్డకు ముర్రిపాలు తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రోజా రమణి, వైద్య సిబ్బంది కవిత వనజ అంగన్వాడీ కార్యకర్త నాహిదా హెల్పర్ రజిని తల్లులు పాల్గొన్నారు.

# గణనాథుని సేవలో పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళీ మోహన్





**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారిని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఈఓ కె.పెంచలకిషోర్, ఎఈఓ రవీంద్రబాబు, ఆలయ, సూపరింటెండెంట్ వాసు, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులచే ఆశీర్వచన చేసిన తరువాత ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల టిడిపి కన్వీనర్ జి.హరి బాబు నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, కాణిపాకం ఆలయ మాజీ ట్రస్టు బోర్డు చెర్మెన్ సురేంద్ర నాయుడు (మణి నాయుడు) పూర్ణచంద్ర రావు, లత, ఆలయ ప్రధాన అర్చకులు ఎన్.సోమశేఖర్, ఆలయ అర్చకులు, వేదపండితులు టెంపుల్ ఇన్‌స్పెక్టర్, బాలాజీ నాయుడు, పాల్గొన్నారు.

# గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికై అస్సాం ముఖ్యమంత్రిని కలిసిన టీటీడీ ఛైర్మన్



**తిరుమల, మేజర్‌న్యూస్:** ఐదెకరాల స్థలం కేటా యించడంతో పాటు ఆలయ నిర్మాణానికి అన్ని రకాల సహాయసహకారాలు అంస్తామని ముఖ్య మంత్రి హామీ. గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మా ణానికై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మను టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆలయ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. ఈ మేరకు స్పందించిన ముఖ్య మంత్రి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇస్తూ, తమ రాష్ట్ర రాజధానిలో స్వామి వారి అద్భుతమైన ఆలయం నిర్మించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అంస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తాము గౌహతిలో స్వామి వారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించవలసిందిగా కోరుతున్నట్టు ఛైర్మన్ వెల్లడించారు. గౌహతిలో స్వామి వారి ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర ప్రభుత్వానికి, టీటీడీ పాలకమండలికి అస్సాం సీఎం కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రఖ్యాత కామాఖ్య అమ్మవారి ఆలయ విశిష్టతను సీఎం వివరించారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించబడే ఈ అద్భుతమైన ఆలయం ద్వారా హిందూ మత ధర్మ పరిరక్షణ, హిందూ సాంప్రదాయం, హిందూ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేయగలమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్వామి వారి ఆలయ నిర్మాణం ద్వారా ఈశాన్య భారత ప్రజలకు కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిని త్వరగా తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో అఖిల భారత హిందూ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ జీవీఆర్ శాస్త్రి (న్యూఢిల్లీ) ప్రముఖ పాత్ర వహించారు.

# ప్రభుత్వాసుపత్రులలో గర్భిణీలకు సుఖప్రసవాలు జరగాలి

### అబార్షన్స్ కేసులు అన్నింటిని వెరిఫై చేసి వాటి యొక్క కారణాలను నివేదిక ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** అబార్షన్స్ కేసులు అన్నింటిని వెరిఫై చేసి వాటి యొక్క కారణాలను నివేదిక రూపంలో కలెక్టర్‌కు అంద జేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, డాక్టర్లను, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశంలో పిసి అండ్ పిఎన్ డిటి చట్టం కింద జిల్లా స్థాయి బహుళ సభ్యుల అప్రూవింగ్ అథారిటీ సలహాలపై కలెక్టర్ సుమిత్‌కుమార్ కమిటీ అధ్యక్షత హెూదాలో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వాసుపత్రులలో ఎక్కువ శాతం కాన్పులు జరుగగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా గర్భిణీలకు సుఖప్రసవాల జరుగగా, శస్త్ర చికిత్సలు ఎక్కువగా జరగకుండా చూడ వలసిన బాధ్యత డాక్టర్లపై ఉన్నదని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సుఖప్రసవాలు నెలకు50 నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో జరిగే అబార్షన్స్ ప్రైవేట్ , గవర్నమెంట్ నందు జరిగే వాటిని ఏఎన్ఎం, ఆశ వారిగాప్రోగ్రాంఅధికారులతో ప్రతి కేసును ప్రశ్నావళితో వెరిఫై చేసి రిపోర్ట్ సబ్మిట్ చేయాలన్నారు. ఆర్ఎంపి డాక్టర్లు చట్ట నిబంధనల ప్రకారం గుర్తింపు లేనిచో అట్టి వాటిని మూసివేసేలాచర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రోగ్రాం అధికారులను నియమించి అబాషన్స్ కేసులు అన్నింటిని వెరిఫై చేసి వాటి యొక్క కారణాలను నివేక ద్వారా తెలుపాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బంతో కలసి పిహెచ్‌సి పరిధిలో జరిగే అబార్షన్‌పై నిఘ ఉంచి నివేక సమర్పించాలని తెలిపారు. జిల్లాలో పిసి అండ్ పిఎన్.డిటి చట్టమును పటిష్టంగా అమలు చేయుట కొరకు న్యాయ శాఖ, పోలీసు శాఖ, స్త్రీశిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖసమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. చిత్తూరు జిల్లాలో పిసిపిఎన్.డిటి చట్టంను పటిష్టంగా అమలు చేయాలని, ఎవరైన చట్ట విరుద్ధమైన కార్య కలాపాలైన లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యలకు పాల్పడిన వారు చట్టపరమైన, న్యాయపరమైన శిక్షలు అమలు చేయాలని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుచున్న, ప్రోత్సహిస్తున్న వారి వివరములను సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అట్టి వారి వివరములను గోప్యంగా ఉంచాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పిసి అండ్ పిఎన్ డిటి చట్టంను ఖచ్చితంగా అమలు చేసి జిల్లాలో లింగ నిష్పత్తిని సమాన స్థాయికి తీసుకొచ్చేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి బృందాల ద్వారా, డివిజినల్ స్థాయి బృందాల ద్వారా ప్రతి నెల తనిఖీలు చేయాలన్నారు. జిల్లాలో స్కానింగ్ కేంద్రాల వారు ఎవరైన గర్భస్థ పిండ లింగ నిర్ధారణకు పాల్పడుచున్న వారి పై పిసి అండ్ పిఎన్ డిటి చట్టం సెక్షన్ 23, 24, 25 క్రింద కేసు నమోదు చేసి జరిమానాలు విధించి, శిక్షలు అమలు చేయాలని కమిటి సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుధారాణి, ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వెంకటప్రసాద్, డిసిహెచ్ఎస్ డా.పద్మాంజ, పిసిపిఎన్ డిటి ఇంచార్జ్ నోడల్ అధికారి డాక్టర్ అనిల్‌కుమార్, దిశ సీఐ.మహేశ్వర్, డా.ఉషశ్రీ, డా.లత, డా.ప్రశాంత్, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, సుబ్రమణ్యం, ఎన్జీవోశేషాద్రి, రమా దేవి, రామారావు, లీగల్ కన్సల్టెంట్ ఇంద్రాణి, డెమో జయరాముడు, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టిని సారించాలి: ఎస్పీ

**పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి**

**అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలి**

**నాటు సారా అమ్ముతున్న అనుమానితులను బైండోవర్ చేసుకోవాలి**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టిని సారించాలని చిత్తూరు జిల్లా ఎస్పి విఎస్ మణికంఠ చందోలు అన్నారు. శుక్రవారం వెదురుకుప్పం పోలీస్ స్టేషన్ను ఎస్పీ తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలను, సలహాలను ఇచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్‌డిపిఎల్, పిడిఎస్ రైస్, తదితర అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా కొనసాగించాలన్నారు. మహిళా పోలీసుల ద్వారా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మైనర్లపై జరిగే అఘాయిత్యాలు,, అనర్థాలపై తెలియజేయాలన్నారు. అమ్మాయిలను మోస గించడం, వేధించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులకు గల కారణాలపై అధ్యయనం చేసి నియంత్రణకు కృషి చేయాలన్నారు. కీలక హత్య కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసి చార్జి సీట్లను కోర్టులకు సమర్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టిని సారించి, తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నియంత్రణ చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. హత్యలు, హత్యయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, గర్ల్‌మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 క్రైమ్ పీసీ, తదితర కేసుల రికార్డులను ఎస్పీ పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు, దర్యాప్తు తీరుతెన్నులు, వాటి పురోగతిపై కేసుల ఫైల్స్‌లను క్షుణ్ణంగా పరిశీ లించి నిందితులు అరెస్టు కానీ కేసులలో నిందితులను త్వరగా అరెస్టు చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల్లో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్టులోచార్జి సీట్ ఫైల్ చేసి సమర్థవంతమైన ట్రల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చేయాలని సూచించారు. సివిల్, భూ తగాదాలు, పాత గొడవలు, నాటు సారా అమ్ముతున్నారని అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేసుకోవాలని ఎస్పీ సూచించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని త్వరిత గతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. అనంతరం పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## విరూపాక్ష మారెమ్మకు రాహుకాల పూజలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రైవేటు బస్టాండ్ సమీపంలో వెలసియుందు శ్రీ మహిమా న్విత శక్తి స్వరూపిణి విరూపాక్షి మారెమ్మ ఆలయంలో శ్రావణ మాసం 2వ శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించారు. అమ్మవారికి భక్తులు భక్తి శ్రద్ధలతో రాహు కాలం పూజలునిర్వహించారుఅనంతరం ఆలయ కమిటీ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## కార్వేటి నగరం మండలంలో 98.5 శాతం పింఛన్లు పంపిణీ



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలంలో 98.5 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. మండల వ్యాప్తంగా గల 15 సచివాలయ కేంద్రాల పరిధిలో అధికారులందరూ ఉదయం నుంచి ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు మండలానికి నూతనంగా 125వితంతు పింఛన్లు మంజూరు అయినట్లు వివరించారు మంజూరు అవుతాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు మండలంలోని సచివాలయాలని నూతన సిబ్బంది వచ్చినప్పటికీ పింఛన్ల పంపిణీలో లక్ష్యాలను అధిగమించిన సచివాలయ అధికారులు అందరికీ అభినందనలు తెలిపారు. కూటమి అభ్యర్థులు లబ్ధిదారు ఇండ్ల వద్దకు వెళ్లి నగదును పంపించేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ, బిజెపి పార్టీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళా రైతులకు వ్యవసాయ యంత్రములపై శిక్షణ

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు రూరల్ మండలంలోని బయ్యప్ప గారి పల్లె పంచాయతీ నందు మహిళా రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ పరిరక్షణ సంస్థ అనంతపురం వారి సౌజన్యంతో ఆధునిక వ్యవసాయ పరికరాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వ్యవసాయ పరికరాలను మహిళలు రోజువారి పొలం పనులలో ఎలా వినియోగించుకోవాలో యంత్రాల ఎంపిక మరమ్మత్తులు ఉపయోగపడే విధానాలు దేశంలో ఉత్పత్తి అగుచున్న వివిధ వ్యవసాయ యంత్రాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మహిళల జగన్నాథం మామిడిలో కొమ్మలు కత్తిరించే పరికరాలను వాడటం గురించి పవర్ పీడర్ వంటివి వారి స్వహస్త్రాలతో ఉపయోగించేలా తోడ్పాటు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు, గంగవరం, పెద్దపంజాణి, వ్యవసాయ అధికారులు సంధ్య, స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్లు రూకేష్ రెడ్డి, ఎస్ఆర్ఎఫ్, ఎం.టి. టి. ఐ, అధికారి భాస్కర్, రైతు సంఘం అధ్యక్షుడు జగదీష్ నాయుడు, గిరిబాబు, మూర్తి నాయుడు, గోపాల్ నాయుడు, హరిబాబు, వెంకటాద్రి, మునిరత్నం, సుబ్రహ్మణ్యం, జగన్నాథం తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## తహసిల్దారు రాజశేఖర్ ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**సత్యవేడు, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు తహసిల్దార్ రాజశేఖర్ ను స్థానిక కాంగ్రెస్ నేతలు సన్మానించారు. శుక్రవారం సత్యవేడు కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘునాథ్,జనరల్ సెక్రెటరీ చిన్నరాజ్, పట్టణ అధ్యక్షులు అంబేద్కర్ తదితరులు తహసిల్దారు రాజశేఖర్ ను కలిశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు తహసిల్దార్ రాజశేఖర్ కు సాలువ కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ క్రమంలో పివి పురం పంచాయతీ చమర్థకండ్రిగ గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తహసిల్దారు రాజశేఖర్ దృష్టికి తీసుకువచ్చారు. గిరిజన కాలనీ చుట్టూ కంకర క్వారీల వల్ల వాయు కాలుష్యం బాగా పెరిగి గిరిజనులు అనారోగ్య బారిన పడడం వల్ల దీనిపై చర్యలు తీసుకోవాలని నేతలు కోరారు.



## వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### -బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మల్ల కుప్పం శేఖర్

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** విద్య పరంగా,ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో వెనుకబడిన సంచార జాతి ప్రజలైన వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మల్ల కుప్పం శేఖర్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక ఓ ప్రైవేట్ హోటల్లో వడియరాజు సంఘం ఆధ్వర్యంలో శేఖర్ కు ఆత్మీయ సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



సంఘం ప్రతినిధులు ఆయనను శాలువా పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన బిజెపి పార్టీ అధినాయకులకు,రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్,తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి,రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ కోలా ఆనంద్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం వడ్డెరలను బీసీఏ జాబితాలో చేర్చి తమకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కావున ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాము అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తిరుపతిలో ఏదో ఒక కూడలి వద్ద వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తమిళనాడుకు చెందిన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ వెంకటేష్ మౌర్య మాట్లాడుతూ.. దేశంలో ఏడు కోట్లకు పైగా జనాభా కలిగిన వడ్డెర కులస్తులను అన్ని రాష్ట్రాల్లో తిరిగి సమావేశం పరిచి అన్ని రాష్ట్రాలలో ఒకే రిజర్వేషన్ కల్పించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం అధ్యక్షుడు దేరంగుల గిరిబాబు,బత్తల సుబ్రహ్మణ్యం,యనమల జగన్నాథం, లెగల్ అడ్వైజర్ దేరంగుల గుర్రప్ప, శ్రీనివాసులు,వడ్డెర సంఘం అధ్యక్షుడు శ్రీరాములు,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి ప్రభుత్వం

### - మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఇది మంచి ప్రభుత్వం'తోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతాయని మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి ప్రభుత్వం అంటూ కుప్పం మండలం మల్లానూరులో, పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ... దేశంలోనే అత్యధికంగా విడో,ఓల్డేజ్, వికలాంగులు, కిడ్నీ డైలాసిస్,తలసేమియా క్యాన్సర్,పెరాలిసిస్ బెడ్ రీడర్, మొదలైన పెన్షన్లు 4వేలు,6వేలు,10వేలు,15 వేలు ఇస్తున్న రాష్ట్రం మరేది లేదని, ముఖ్యమంత్రి వర్యులు నారాచంద్రబాబునాయుడు ఆంధ్ర రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ,పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు ను అమలు చేస్తున్నారని, అన్నదాత - సుఖీభవ, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు, మొదలైన సంక్షేమ పథకాలు విస్తృతంగా తీసుకొస్తున్నారని, కార్యక్రమంలో భాగంగా క్రొత్త పెన్షన్ దారులను శాలువలతో సన్మానించి వారికి పెన్షన్లు అందచేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రమ్య, బాలక్రిష్ణ, సచివాలయ సిబ్బంది,స్థానిక నాయకులు రమేష్ ,దామోదర్, విభూషణ్, అన్నాదొరై, నాగార్జున, రాజ్ కుమార్,చంద్ర, జయప్రకాష్, సుభాష్,కళైశెల్వం మొదలైన నాయకులు పాల్గొన్నారు.



## విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**నగరి, మేజర్ న్యూస్:** నగరి నియోజక వర్గం,నగరి జూనియర్ సివిల్ జడ్జి, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయవాదుల(బార్) సంఘం సభ్యులు మూకుమ్మడిగా విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ న్యాయవాది మాట్లాడుతూ. కుప్పం కోర్టు నందు కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఓ నకిలీ న్యాయవాది తనను కుప్పం కోర్టు బార్ సంఘంలో సభ్యునిగా చేర్చుకోవలసిందిగా కోరాడని, అతని ప్రవర్తనలో అనుమానాలు ఉండటంతో బార్ సంఘ సభ్యులు అతని సర్టిఫికెట్లను తీసి పరిశీలించగా అవి నకిలీ సర్టిఫికెట్లని అతను నకిలీ న్యాయవాదని తేలడంతో సంఘంలో చేర్చుకోవడం కుదరదని తెలపడంతో ఆగ్రహించిన ఆ నకిలీ న్యాయవాది కుప్పం న్యాయవాదుల సంఘం సీనియర్లు, సభ్యుల మీద దాడి చేయడానికి నగరి న్యాయవాదుల సంఘం ఖండిస్తున్నదని, ఆ దుర్ఘటనను కందిస్తూ నగరి న్యాయవాదుల సంఘం శుక్రవారం కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నగరి న్యాయవాదుల బార్ సంఘ అధ్యక్షులు. వేలాయుధం, కార్యదర్శి. జాన్ జోష్,సీనియర్ న్యాయవాదులు. మురళీధర్, సుబ్రహ్మణ్యం రెడ్డి,ఉదయభాను,సోమ సుందరం, ఈ.జీ.బాబు, నాగరాజు, తిరుమల , న్యాయవాదుల సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఐ తిరుపతి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** భారత గడ్డపై వందేళ్ళ పోరాట చరిత్ర కలగిన భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి జిల్లా ద్వితీయ మహాసభలు సూళ్లూరుపేట పట్టణంలో. 3, 4, తేదీలలో నిర్వహించబోతున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి తెలియజేశారు. సూళ్లూరుపేట పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి సి సుధాకర్ రెడ్డి తో కలిసి వారు మాట్లాడుతూ ఈ దేశంలో పీడిత ప్రజల ముక్తి కోసం దున్నేవానికి భూమి చెందాలని చేసిన శ్రమ ఫలితం కార్మికులకు దక్కాలని గడచిన వందేళ్ళ కాలంగా అనేక అనేక రూపాలలో ఉద్యమాలను నిర్వహించి పోరాట జెండా సిపిఐ జెండాను మరింత ఎరుపు ఎక్కించిన ఉద్యమ ఘట్టాలను వారి నెమరేసుకున్నారు. భూమిలేని పేదలకు ఇల్లు లేని నిరుపేదలకు భూమిని పంచడం జరిగిందని ఆయా రంగాల కార్మికులు పడుతున్నటువంటి కష్టాలను గుర్తురెగి వారి కష్టాలకు పోరాటాల ద్వారా ఉపశమనం కలిగించిందని తెలియజేశారు ఈ నేపథ్యంలో సూళ్లూరుపేట పట్టణంలో జమీందారీ వ్యతిరేక పోరాట స్ఫూర్తితో తిరుపతి జిల్లా ద్వితీయ మహాసభలను ఆగస్టు మూడు నాలుగు తారీకులలో అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నామని ఈ మహాసభల జయప్రదానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణ, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఈ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు యావన్మంది ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శనలో డబ్బులు కోలాటాలు భజన బృందాలు లాంటి అనేక కళారూపాలను ప్రదర్శించనున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** ఈనెల 2న శనివారం అన్నదాత సుఖీభవ మొదటి విడత సీఎం కిసాన్ 20వ విడత నిధులు విడుదల మండల వ్యవసాయ అధికారి మోహన్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చౌడేపల్లి మండలంకు సంబంధించి మొదటి విడత నిధులు 4.29 కోట్ల రూపాయలు 6129 మంది రైతు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 5వేల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం 2 వేల రూపాయల చొప్పున మొత్తం ఒక రైతు కుటుంబానికి 7 వేల రూపాయలు చొప్పున విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ లబ్ధి మొత్తం ఆధార్ లింక్ అయిన రైతు బ్యాంక్ అకౌంటు కు నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని ప్రతి రైతుసేవాకేంద్రంలోనూ రైతులకు ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని చూపించవలసిందిగా ఆదేశాలు రావడం జరిగిందన్నారు. కాబట్టి ఈ కార్యక్రమానికి మండలంలో అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ధి పొందుతున్న రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనవలసిందిగా కోరుతున్నామన్నారు.

## శ్రావణం రాహుకాల అభిషేకం



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం పలు కార్యక్రమాలు జరిగాయి. శ్రావణమాసం కావడంతో అందులోనూ రాహుకాల అభిషేక సమయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయాన్నే అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు. అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో అభిషేకాలు సాంప్రదాయబద్ధంగా జరిగాయి. ఆలయం సమీపంలోని పాత కళ్యాణ కట్టవద్ద ఈఓ ఉపకమిషనర్ ఏకాంబరం స్వయంగా అన్నదాన శిబిరంలో భోజనాలను వడ్డించారు. ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సౌకర్యాలను సమకూర్చారు.

## ఉపాధి పనులలో నాణ్యత పాటించాలి ఎంపీడీఓ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులో శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు వాకాడు మండల కేంద్రంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి పనులలో నాణ్యతతో పాటించాలని, ఎటువంటి సమస్యలు ఉన్న తమ ఫీల్డ్ అసిస్టెంట్ దృష్టికి, తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సరైన కొలతలతో పనులు చేసి పనికి 307 రూపాయలను వేజ్‌గా పొందాలన్నారు. ఎంపీడీఓ సందర్శనలో భాగంగా అక్కడ పనిచేస్తున్నటువంటి ఉపాధి పనివారు తమకు మూడు వారాలు నుంచి సరిగ్గా కూలీ రావడంలేదని తెలియజేశారు. ఎంపీడీవో స్పందిస్తూ వెంటనే వారికి వచ్చే వేజ్‌ను పైవారితో మాట్లాడతానని వారికి హామీ ఇచ్చారు. ఈ తనిఖీలో ఫీల్డ్ అసిస్టెంట్ రమ్య పాల్గొన్నారు.



## వైష్ణవి దేవికి భక్తిశ్రద్ధలతో లలితా సహస్రనామం

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదీపట్ల గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా విశేషంగా అమ్మవారికి, నాగభైరవ స్వామికి, అభయాంజనేయ స్వామికి ఉదయమే ఆలయ అర్చకురాలు పంచామృత అభిషేకం చేసి, రంగురంగు పూలతో అలంకరించారు. భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించుకొని భక్తిశ్రద్ధలతో సౌందర్యలహరి లలితా సహస్రనామం పారాయణం చేశారు. చౌడేపల్లి, పుంగనూరు, కలికిరి, పలమనేరు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ధర్మకర్త వినోద్‌కుమార్ తీర్థప్రసాదాలు అందజేశారు. ఉదయదారులుగా పుంగనూరుకు చెందిన ధర్మపత్ని మంజులగా వ్యవహరించారు.



## కుమ్మర శాలివాహనకమ్యూనిటీ భవన ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణం, కొత్తపేటలో కుమ్మర శాలివాహన కమ్యూనిటీ భవన ప్రహరీ గోడ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. టిడిపి కుమ్మర శాలివాహన కమిటీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నంలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముందుగా ముఖ్య అతిధులు చేతులమీదుగా భూమి పూజ నిర్వహిం చి ప్రహరీ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని కులాల సంఘాలు లబ్ధి పొందుతున్నట్టు తెలిపారు. ముఖ్యంగా కుప్పం పట్టణంలోని కుమ్మర శాలివాహన కులస్తులు ఎంతోకాలంగా కమ్యూనిటీ భవనం కొరకు ఎదురు చూస్తున్నట్టు తెలిపారు.ఇది గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల అదృష్టం మేరకు కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు రాజకుమార్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కో ఇంచార్జి తిరుమగళ్, యూనిట్ ఇంచార్జి ముఖేష్, నాయకులు డాక్టర్ వెంకటేష్, గోపీనాథ్, డాక్టర్ సుధీర్, ఆర్ముగం, మంజునాథ్, భాగ్యలక్ష్మి త్రిలోక్, తిరుమగళ్ పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

### గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎం.వి థామస్

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు లాంటివి అని గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే థామస్ తెలిపారు. శుక్రవారం మండలంలోని చింత పెంట గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు చిరంజీవి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలు ఎమ్మెల్యే థామస్ ఘనంగా స్వాగతం పలుకుతూ హారతులు ఇచ్చారు. దీంతో నాయకులు అధికారులతో కలిసి గ్రామంలోని ఇంటింటికి పర్యటించారు. తూరుపల్లి దళితవాడ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన దిశగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసి పేదవారికి ఆసరాగా నిలుస్తుందని, ఎక్కడ చూసినా అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి ఉదయాన్నే పెన్షన్లు తమకు ఇస్తున్నారని ప్రభుత్వం పట్ల పెన్షన్ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మండలంలో ముగ్గురు లబ్ధిదారులకు రూ.10.85 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి, రుద్రయ్యానాయుడు, నాయకులు చిరంజీవి రెడ్డి, తలారి రెడ్డెప్ప, భాస్కర్, ప్రసాద్, విశ్వనాథ్‌రెడ్డి, మనోహర్ రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, సతీష్ రెడ్డి, రాజేష్ రెడ్డి, యుగంధర్, అశోక్, హరి, నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



## ఎవ్వరికీ నష్టం కలగకుండా అందరికీ న్యాయం జరిగేలా చేస్తాం

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి నగరంలోని గాంధీ రోడ్డులోని హథీరాంజీ మఠంలో దుకాణాలు నిర్వహిస్తున్న ఎవ్వరికీ ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. పురాతనమైన హథీరాంజీ భవనం కూల్చడంపై శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, దుకాణదారులతో కమిషనర్ సమావేశమై వారి అభిప్రాయాలను సేకరించారు. పలువురు దుకాణదారులకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎక్కడైతే కూలిపోయే పరిస్థితి ఉందో అక్కడ మరమ్మత్తులు చేయించాలని కోరారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ హథీరాంజీ మఠంను ఐఐటి తిరుపతికి చెందిన నిపుణులు పరిశీలించి రిపోర్ట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ భవనాన్ని 10 జోన్లుగా విభజించడం జరిగిందన్నారు. ఇందులో జోన్ 10 మరమ్మతులు చేయాలని, గాంధీ రోడ్డు వైపు, నార్త్ వెస్ట్ కార్నర్లు పడగొట్టి పునర్నిమాణం చేయాలని తెలిపారని అన్నారు. ఈ ప్రజాప్రతినిధులు, షాప్ యజమానులతో సమావేశం నిర్వహించామన్నారు. రానున్న వర్షా కాలంలో ప్రజలకు ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపడతానన్నారు. కూల్చివేసిన ప్రాంతంలో ఎవరి షాపులు వారికి కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజాప్రతినిధులు, దుకాణదారులు అభిప్రాయాలను, ఐఐటి నిపుణుల నివేదిక కలెక్టర్ ముందు ఉంచి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ బోర్డు చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయకుమార్,డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర మఠం ఏ.డి బాపిరెడ్డి, ఆర్డీఓ రామ్మోహన్, తహసీల్దార్ సురేంద్ర బాబు, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డీసీపీ ఖాన్, సర్వేయర్లు కోటేశ్వర రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు అన్ని వసతులు కల్పించాలి

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** నిరాశ్రయులైన తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించా రు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాల యంలో షెల్టర్ ఫర్ అర్బన్ హెూమ్ లెస్ కౌన్సిల్ కమిటీ మీటింగ్‌ను కమిషనర్ నిర్వహించారు. పట్నూల్ వీధిలో షెల్టర్‌ను హెూప్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్నారు. వారి ఒప్పందకాలం ముగియ డంతో స్వచ్ఛందంగా తప్పుకున్నారు. ఈ షెల్టర్ నిర్వహణ బాధ్యతను అమ్మ ఫౌండేషన్ వారు నిర్వహించేందుకు ముందుకు రావడంతో వారికి అప్పగించేందుకు సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయించామని కమిషనర్ తెలిపారు. షెల్టర్లలో అన్ని వసతులు ఉండేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమములో కమిటీ సభ్యులు డి.సి.పి ఖాన్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువఅన్వేష్, సి.ఎం.ఎంలు కృష్ణవేణి, సోమ కుమార్‌లు పాల్గొన్నారు.

## ద్రవిడ విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి లక్ష్మీనారాయణ అస్తమయం

### తెలుగు సాహిత్యానికి తీరని లోటు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రముఖ కథ నవల రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి- ద్రవిడ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి, సిరికోన సాహిత్య ఎకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రఖ్యాత సాహితీ విమర్శకులు కవి, అనువాద రంగంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ, ఫ్రీమౌంట్ (అమెరికా)లో భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం8 గంటలకు పరమపదించారు. వారు తెలుగు శాసనాలపై చేసిన పరిశోధన అనితర సాధ్యమైనదిగా పేరు పొందింది. వారి వద్ద పరిశోధనలు చేసినవారిలో డా.డి విజయభాస్కర్,లక్ష్మీపార్వతి, పాలకోడేటి సత్యనారాయణ మొదలైన లబ్ద ప్రతిష్టులు ఎందరో ఉన్నారు. ఎస్ ఎల్ భైరప్ప పర్వ నవలని,ఇందిరా గోస్వామి విషాద కామరూప నవలని తెలుగులోకి వారు అనువదించారు. ప్రతి సంవత్సరం ఎంతో మంది సాహితీవేత్తలను ప్రోత్సహిస్తూ అన్ని సాహిత్య ప్రక్రియల్లోనూ పోటీలు పెట్టి బహుమతులివ్వడమే కాకుండా ఆయా పుస్తకాలను స్వయంగా తనే ముద్రించి ఇచ్చేవారనీ అంతటి గొప్ప సాహితీవేత్తని కోల్పోవడం తెలుగు సాహిత్యానికి తీరనిలోటని వారి ప్రియ శిష్యుడు ప్రముఖ కథా నవలా రచయిత అనువాదకుడు జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి పత్రికా ప్రకటనలో తెలిపారు. పలమనేరురచయితల సంఘం గౌరవాధ్యక్షులు ఆర్ మాధవ్, అధ్యక్షులు పలమనేరు బాలాజీ కార్యదర్శి కుమారస్వామి రెడ్డి, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసీనాథం నాయుడు, కార్యదర్శి పుష్ప,జన విజ్ఞాన వేదిక నాయకులు యుగంధర్, గిరిధరమూర్తి, రసజ్ఞుల సమాఖ్య అధ్యక్షులు శ్రీపురం సీతారామయ్య, రచయితలు గండికోట వారిజ,దోర్నాదుల సిద్ధార్థ, మల్లిచెట్ల దేవేంద్ర, అశోక్, చంద్రశేఖరయ్య మొదలైన సాహిత్యాభిమానులు, ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణకి నివాళులర్పించారు.






## జూడో పోటీలలో ఎంజీఎం విద్యార్థుల ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా గురువారం జరిగిన సబ్ జూనియర్ జూడో పోటీలలో బైరాగి పట్టెడ మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 10వతరగతి విద్యార్థి ఎన్ యుగేంద్ర గోల్డ్ మెడల్ సాధించగా, 9వతరగతి విద్యార్థులు ఎన్ చరణ్, సి కృష్ణ సిల్వర్ మెడల్ సాధించారు. అలాగే ధరణి పతి, ఆర్ హరి, పి వంశీ, వి దాదా, ఎన్ చరణ్ తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ఈనెల 9,10వ తేదీన గుంటూరు వేదికగా జరగనున్న రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో వీరు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు టి పరంధామనాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు పి విజయ కుమారి, పి హేమంత్, విశ్రాంత ఉపాధ్యాయులు పి మునయ్య, పాఠశాల అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## స్పాట్ అడ్మిషన్లకు ధరఖాస్తు చేసుకోండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 5వ తేదీన జరగనున్న స్పాట్ అడ్మిషన్లకు ఈనెల 4వ తేదీ మధ్యాహ్నం లోపు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ ద్వారకనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో పలు కోర్సులకు సంబంధించి 35 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల వినియోగించుకోవాలని కోరారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** అక్రమంగా ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేస్తామని తిరుపతి రూరల్ మండలం తహసిల్దార్ రామంజుల నాయక్ హెచ్చరించారు. ఈ సందర్భంగా శుక్రవారం తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 481 లో 58 సెంట్లు ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించి నిర్మాణాలు చేపట్టగా, స్థానికులు రెవిన్యూ సిబ్బందికి సమాచారం అందించగా వెంటనే రెవిన్యూ సిబ్బంది స్పందించి ఆక్రమణ నిర్మాణాలను అడ్డుకోవడం జరిగింది. అక్రమంగా నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు హెచ్చరించారు. ఈ స్థలం పంచాయతీ పరిధిలో ఎన్నో సంవత్సరాలుగా కాపాడుకుంటూ వస్తున్నామని ఈ స్థలాన్ని పంచాయతీ ప్రజా అవసరాలకు ఉపయోగించుకోవాలని సర్పంచ్ రమణ తెలిపారు.



## శ్రీకాళహస్తిలో ఘనంగా స్రాఫ్ డే

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలలో స్రాఫ్ డేని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీదేవికి స్కౌట్ మాస్టర్ అజారుద్దీన్ స్రాఫ్ వేసి, దాని విశిష్టత వివరించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**-సీఎంకు మాజీ సైనికుడు పులి శ్రీకాంత్ విజ్ఞప్తి**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి పదవి ఇస్తే యువ ఎమ్మెల్యేలను ప్రోత్సహించినట్లు ఉంటుందని మాజీ సైనికుడు,న్యాయవాది పులి శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.దివంగత మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డిగారి తనయుడుగా తండ్రికి తగ్గ తనయుడిగా చక్కని పరిపాలన దక్షిత కలిగిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ఒక్క మంత్రి కూడా లేని తిరుపతి జిల్లా నుంచి మంత్రి పదవి ఇస్తే సీఎం చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం, విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరిలకు దీటుగా శ్రీకాళహస్తి నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని తన అభిప్రాయం వ్యక్తం చేశారు.దింగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి నాడు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో కుప్పంకు ధీటుగా శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నది జగమెరిగిన సత్యం అన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంను మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి పారిశ్రామిక కేంద్రంగా విద్యా కేంద్రంగా అభివృద్ధి చేసి నియోజకవర్గంలో చెరగని ముద్ర వేశారు.అందులో భాగంగా ఈ ప్రాంతంలోని నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలన్న సంకల్పంతో నియోజకవర్గంలో శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంకు అనుబంధంగా స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను,తిరుపతి ఐఐటి స్థాపనకు కృషి చేశారని కొనియాడారు.అయితే గత వైసిపి పాలనలో స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను మూసివేయగా బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి వారసుడైన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభించడం అభినందనీయం అన్నారు.అందువల్ల ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి దళితుల తరుపున అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.స్కిట్ పునః ప్రారంభతో శ్రీకాళహస్తి వెంకటగిరి,గూడూరు, సూళ్లూరుపేట, సత్యవేడు నియోజకవర్గాల్లో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను చదివే అవకాశం లభించింది.తండ్రి నుంచి నేర్చిన చక్కని పరిపాలన దక్షత కలిగిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే..శ్రీకాళహస్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని,శ్రీకాళహస్తి నియోజకవర్గంను మరో సారి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఏర్పడే అవకాశం ఉంది అన్నారు.అంతే కాకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ అత్యల్పకాలంలోనే అద్భుత అభివృద్ధిని సాధిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఓవైపు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలతో బిజీగా ఉంటూనే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో చక్కని ప్రతిభను ప్రదర్శిస్తున్నారన్నారు.అందువల్ల తప్పకుండా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని సీఎం చంద్రబాబును నియోజకవర్గ ప్రజల తరపున,దళితుల తరపున కోరుతున్నాని అన్నారు.

## జూడో పోటీల్లో సత్తా చాటిన బీసీఎం విద్యార్థులు

**-సిల్వర్ మెడల్స్ కైవసం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక మంగళంలోని బాలచంద్ర మెమోరియల్ హై స్కూల్(బి సి ఎం స్కూల్) విద్యార్థులు జూడో పోటీల్లో తమ సత్తాను చాటారు.జులై 31న తిరుపతి జిల్లా జూడో అసోసియేషన్ ఛాంపియన్షిప్ నిర్వహించిన పోటీల్లో జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి బిసిఎం విద్యార్థులు ఎన్నికయ్యారు.జూడో ఛాంపియన్షిప్ 2025



పోటీల్లో సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థుల్లో 7వ తరగతి చదువుతున్న "నవదీప్-40కేజీ", 8వ తరగతి చదువుతున్న "వంశీకృష్ణ-35కేజీ", "ప్రభాస్-45కేజీ","యోగేష్-35కేజీ", ప్రేమ్ చంద్-35 కేజీలో రాణించారు. రాష్ట్రస్థాయికి ఎన్నికైన సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకుడు కృష్ణమూర్తి నాయుడు విద్యార్థులను అభినందించారు. ఇదేవిధంగా రాష్ట్రస్థాయిలోనూ, జాతీయస్థాయిలోనూ విజయాలను సాధించి పాఠశాలకు అలాగే తల్లిదండ్రులకు మంచి పేరు,ప్రతిష్టలు తేవాలని కోరారు.పాఠశాల కరస్పాండెంట్ ప్రియ మాట్లాడుతూ విద్యార్థులు ఇదేవిధంగా కష్టపడి ప్రతి పోటీల్లోనూ మంచి విజయాలు సాధించాలని విద్యార్థులను దీవెనలతో ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ చంద్రకళ, వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రమీన,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించడం జరిగింది.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మాజీ ఎంపీపీ డి బిందు మాధవి

**- ఆర్ సి పురంలో 92 నూతన స్పౌజ్ పింఛన్లు పంపిణీ**

రామచంద్రపురం, మేజర్ న్యూస్:

రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని మాజీ ఎంపీపీ డి బిందు మాధవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన భాగస్వామ్య పింఛన్లను శుక్రవారం నాయకులతో కలిసి ఆమె పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో భర్తలు పింఛన్లు తీసుకుంటూ చనిపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు భార్యలకు భాగస్వామ్య పింఛన్లు సీఎం చంద్రబాబు నాయుడు మంజూరు చేయడం గొప్ప బృహత్తర కార్యక్రమాన్ని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేసే కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల రూ. 4 వేలుకు పెంపు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, కుటుంబంలో అర్హులైన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అమలు చేసిందన్నారు. త్వరలో రైతన్నలకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకాన్ని కూడా ప్రభుత్వం ప్రారంభిస్తుందని పేర్కొన్నారు. మండలంలో 11



సచివాలయాల పరిధిలో 92 మందికి స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేశామని తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలలో పండుగలా టిడిపి నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులు భాగస్వామ్య పింఛను మంజూరు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి విజయ్ కుమార్ రెడ్డి, కె. సోమశేఖర్, జవ్వాది ప్రకాష్,బి. సోము రాయల్, పి.వెంకటేష్ నాయుడు, ఆకా దేవరాజులు, వై జవహర్ రాయల్, టి వెంకటేష్ రెడ్డి, యోగ యాదవ్, కే మధుసూదన్ రెడ్డి, బొడ్డు శేఖర్ రాయల్, ఏ కుమార్, బత్తుల సురేష్, సచివాలయం సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మరాజు ఆలయంలో అమ్మవారికి గాజులతో అలంకరణ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపుతో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద



రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారికి గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు, ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు అందుబాటులో ఎలక్ట్రోలైట్ అనలైజర్ రక్త పరీక్షలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెనుమూరు మండల ప్రజలకు దుబాటులో పెనుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎలక్ట్రోల్ లైట్ అనలైజర్ రక్త పరీక్షల పరికరాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగిందని మండల వైద్యాధికారి శ్రీధర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ చిత్తూరు, తిరుపతి జిల్లాల పాలన అధికారుల సహకారంతో పరికరాన్ని పెనుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పరికరం ద్వారా రోగులకు ఎలక్ట్రోలైట్ రక్త పరీక్షలు శరీరంలోని ఎలక్ట్రోలైట్ల సమతుల్యతను అంచనా వేయడానికి ఉపయోగించే ఒక సాధారణ వైద్య పరీక్ష. ఎలక్ట్రోలైట్‌లు అవసరమైన ఖనిజాలు, ఇవి సరైన ఆర్ద్రీకరణ, నరాల పనితీరు, కండరాల సంకోచాలు మొత్తం జీవశక్తిని నిర్వహించడంలో కీలకమైనవి. ఈ సమగ్ర రక్త పరీక్ష రక్తంలో సోడియం, పొటాషియం, కాల్షియం, క్లోరైడ్ స్థాయిలు వంటి ఎలక్ట్రోలైట్‌ల గురించి విలువైన సమాచారాన్ని అందిస్తుంది. అదేవిధంగా మూత్రం ఈ పరీక్ష యొక్క ప్రయోజనం, ప్రక్రియ, ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం ద్వారా, ప్రజలు వారి మొత్తం ఆరోగ్యంపై అంతర్దృష్టులను పొందవచ్చు సరైన ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌ను నిర్వహించడానికి అవసరమైన సర్దుబాట్లను ప్రజలకు అవగాహన కల్పించవచ్చని వారు తెలిపారు. పెనుమూరు సామాజిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి సహకరిస్తున్న డిఎంహెచ్ఓ, జిల్లా వైద్యశాఖ అధికారులకు ప్రతి ఒక్కరికి తమ సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు.



## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు వడమాలపేట విద్యార్థులు

**పుత్తూరు /వడమాలపేట, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు సబ్ జూనియర్ జూడోజిల్లాస్థాయి ఎంపిక పోటీలు జిల్లా జూడో సంఘము ఆధ్వర్యంలో జూలై 31వ తేదీన జరిగాయి. ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడమాల పేట విద్యార్థినీ విద్యార్థినులు ఇద్దరు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ పోటీలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు రెండు బంగారు పతకాలు ,మూడు వెండి పతకాలు,ఆరు కాంస్య పతకాలు సాధించారు. ప్రణతి 8వ తరగతి 34 కిలోలు విభాగంలో, షణ్ముగం పదవ తరగతి 60 కిలోల విభాగంలో బంగారు పతకాలు కేశవ ఏడవ తరగతి 45 కిలోల విభాగంలో సంతోష్ యాదవ్ 8వ తరగతి 30 కిలోల విభాగంలో అన్నపూర్ణ ఎనిమిదవ తరగతి ం 57 కిలోల విభాగంలో రజత పతకాలు వినయ్ కుమార్ 10వ తరగతి, 66 కిలోల విభాగంలో మోహిత్, 7వ తరగతి 55 కిలోల విభాగంలో అశ్వత్, 7వ తరగతి 35 కిలోల విభాగంలో చేతన్ సాయి, 9వ తరగతి 50 కిలోల విభాగంలో, వెన్నెల 10వ తరగతి 32 కిలోల విభాగంలో, మేఘన 7వ తరగతి 28 కిలోల విభాగంలో వంశ పతకాలను సాధించారు. బంగారు పతకాలు సాధించిన ప్రణతి మరియు షణ్ముగం ఆగస్టు 9, 10 తారీకుల్లో గుంటూరు జిల్లా పెదపరిమి నందు రాష్ట్ర జూడో సంఘం ఆధ్వర్యంలో జరుగు సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొన నున్నారు .వీరిని ప్రధానోపాధ్యాయులు కరుణానవనీతం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ పాల్గొని విజేతలైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసినారు.



## సంక్షేమ పథకాలు అమలు కూటమి ప్రభుత్వానికి సాధ్యం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాలు అమలు కూటమి ప్రభుత్వం కే సాధ్యం అని టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు. మండలంలో కొత్తగా మంజూరైన 92 మందికి అధికారులతో కలిసి కూటమి నాయకులు పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ నగదును పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రులు కృషి చేస్తున్నారన్నారు రాష్ట్రం ఆర్థికంగాలోటు బడ్జెట్‌లో ఉన్న ఎన్నికల సమయంలో చెప్పిన మాటలు నిలబెట్టుకోవడానికి ఏ మాత్రం వెనకంచి వేయడం లేదన్నారు నేడు అన్నదాత సుఖీభవ పథకంలో అర్హులందరూ రైతులకు వారి వారి ఖాతాలో జమ చేయనున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు జనార్దన్ చౌదరి టిడిపి నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## బాలగంగాధర్ తిలక్ వర్ధంతిలో బిజెపి నేతలు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** భారత స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలలో జాతీయతా స్ఫూర్తిని రగిలించిన బాలగంగాధర్ తిలక్ వర్ధంతిని పురస్కరించుకుని, తిరుపతి జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ అధ్యక్షతన మాజీ జిల్లా అధ్యక్షులు డా.చంద్రప్ప పుష్పాంజలితో నివాళులర్పించారు. నాయకత్వం, త్యాగం, దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం అయిన తిలక్ సిద్ధాంతాలు ఈ తరం యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.



## గోకులాలకు బిల్లుల చెల్లింపులో జాప్యం చేయకండి : కలెక్టర్



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** గోకులాల బిల్లులు చెల్లింపులలో జాప్యం చేయరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలో నరేగా పనులపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ పాడి పశువులకు నీడ కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మినీ గోకులాల పేరుతో షెడ్ల నిర్మాణాలు చేపట్టింది. ఉపాధి హామీ నిధులతో పశు సంవర్ధక శాఖ సహకారంతో ఈ షెడ్ల నిర్మాణాలకు లబ్ధిదారులను ఎంపిక చేశారు. జిల్లా వ్యాప్తంగా 2,795 మినీ గోకులాల షెడ్లు నిర్మించడమే ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. ఒక్కో షెడ్ నిర్మాణానికి సుమారు రూ.2.30 లక్షల అంచనా వ్యయంతో రూ.62.93 కోట్ల మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. పనుల్లో పురోగతి చూపేలా షెడ్ల పనులు పూర్తికాగానే 10 రోజులలో బిల్లులు అప్లోడ్ చేయాలన్నారు. కాంట్రాక్టర్లు, పొలిటికల్ వారితో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించి పనులను పూర్తి చేయాలన్నారు. ఏమైనా మీ పరిధిలో పనులు ఇబ్బంది ఉంటే నా దృష్టికి తీసుకుని రావాలన్నారు. ఏ పనులు అయితే జరిగాయో ఆ పనులు మాత్రమే ఆన్లైన్ నందు మెటీరియల్ షీట్ నందు అప్లోడ్ చేసి ఎస్టిమేషన్ రెడీ చేయాలన్నారు. పూతలపట్టు, చౌడేపల్లి నందు ఎస్ ఈ ఇరిగేషన్ పనులపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.పోస్ట్ ఆఫీసులో జీరో అకౌంట్ ఓపెన్ చేసుకోవచ్చు అని సిస్టం వినియోగించుకో వచ్చునన్నారు. పోస్ట్ ఆఫీస్‌లో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోస్ట్ ఆఫీస్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి డ్వామా, డిఈ లు, ఏ ఈ లు, ఇరిగేషన్ అధికారులు, ఏపీ డీలు, ఏపీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. కుప్పం పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో శుక్రవారం నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు ఆధ్వర్యంలో కమిషనర్ శ్రీనివాసరావు నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్సీతో పాటు ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నంలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వయోవృద్ధులకు, ఒంటరి మహిళలకు, విభిన్న ప్రతిభావంతులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ ప్రభుత్వం ఎన్టీఆర్ పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఇప్పటికే పెన్షన్ పథకానికి అమలు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి రెండు విడుదలగా పెన్షన్ పంపిణీ చేశామన్నారు. మిగిలిన వారికి సైతం త్వరితగతిన పెన్షన్ అందేలా చర్యలు చేపడుతున్నామని, అర్హత కలిగిన ఏ ఒక్కరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు రాజ కుమార్, పురపాలక సంఘం కౌన్సిలర్లు జగన్, సురేష్, సోమశేఖర్, నాయకులు గోపీనాథ్, డాక్టర్ సుధీర్, గణపతి, వేలు, ఆర్ముగం, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## శివం టు శివం రోడ్డు పనులకు శంకుస్థాపన

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా శివం టు శివంను కలుపుతూ నిర్మించనున్న రోడ్డు పనులకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఈఓ బాపిరెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా నిర్మించనున్న శివం టు శివం రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే భక్తులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. అదేవిధంగా దేవుడు బాట రెండవ దశ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఆలయఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీధర్ రెడ్డి, టిడిపి నాయకులు రంగనేని చెంచయ్య నాయుడు, విజయ్ కుమార్, కాసరం రమేష్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌వి వైద్య కళాశాలలో తల్లిపాల వారోత్సవాలు అవగాహన ర్యాలీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎస్‌వి వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి ప్రసూతి వైద్యశాల నందు తల్లి పాల వారోత్సవాలు (ఆగష్టు 01-08-2025 నుండి 07-08-2025) వరకు చిన్నపిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని రుయా ఆసుపత్రి ప్రాంగణము ప్రసూతి ఆసుపత్రి లో ప్రారంభించిన అదనపు వైద్య విద్య సంచాలకులు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు. ఆయన మాట్లాడుతూ తల్లిపాలు పుట్టిన బిడ్డకు, ఎంత ముఖ్యమో, దాని వలన కలిగే లాభాలు గురించి, తల్లులకు, వారి సహాయకులకు తల్లిపాల వారోత్సవం సమయంలో ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, తల్లిపాలు పుట్టిన బిడ్డకు పట్టించడం వలన, ఎన్నో వ్యాధుల నుంచి దూరం చేయవచ్చునని, ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నాము అని ఆయన తెలిపారు. ఈతరం యువత తల్లిపాల అవగాహన కార్యక్రమాలను వైద్యులు, వైద్య సహాయకులు, ద్వారా విషయములు తెలుసుకొని అందరి తల్లిదండ్రులకు వివరించినట్లయితే ఆరోగ్యకరమైన బిడ్డలను కనవచ్చునని ఆయన తెలిపారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని, గ్రామాలలో, పట్టణాలలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా వివరించినట్లయితే సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మనము రాబోయే తరాలకు అందించవచ్చునన్నారు. ఆరోగ్య మైన బిడ్డలను కాపాడుకునేదానికి ఈ తల్లిపాల వారోత్సవాల అవగాహన ఎంతో ముఖ్యమైనది ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ జె. రాధా, ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. ప్రమీల దేవి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బి. నిర్మల దేవి ప్రొఫెసర్ డాక్టర్ కె. రాధ పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ మనోహర్ పెడియట్రిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ కిరీటి , రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రాంమోహన్ పాల్గొన్నారు. డాక్టర్ ప్రమీల దేవి. తదుతరులు పాల్గొన్నారు.



## కుమార్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నుంచి 29 మంది కానిస్టేబుల్స్ ఎంపిక

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** 29 మంది కానిస్టేబుల్స్‌గా మెయిన్స్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినట్లు కుమార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోలీస్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ దస్తగిరి పెడుతున్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్స్ మెయిన్స్ పరీక్ష ఫలితాలు విడుదల చేసిందన్నారు. ఈ పరీక్షల్లో కుమార్ పోలీస్ కోచింగ్ సెంటర్ నుంచి 97 మంది అభ్యర్థులు శిక్షణ పొంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 29 మంది మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారన్నారు.



## భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడకంతో భూమికి ఆరోగ్యం

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం బండార్లపల్లి గ్రామంలో పీఎం ఆర్కే వి వై పథకం కింద జిల్లా వనరులు కేంద్రం తిరుపతి వారిచే రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు మాట్లాడుతూ, భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడితేనే రైతుకు సాగు ఖర్చు తగ్గడంతో పాటు, భూమికి ఆరోగ్యం చేకూరుతుంది, తద్వారా ఆహార భద్రత లభిస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు ఏర్పేడు మండలం వ్యవసాయ అధికారి సాగరిక మాట్లాడుతూ సేంద్రియ ఎరువులను రైతులు తప్పనిసరిగా వాడుకోవాలని, వ్యవసాయ శాఖ ప్రస్తుతం అమలు చేస్తున్న వివిధ పథకాలను పంటల భీమా పథకం గురించి, వివరించారు. పంటల భీమా కట్టుకోవాల్సిన వారు వారి సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలవవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రియాంక. జిల్లా వనరుల కేంద్రం ఏఈఓ రవి ప్రసాద్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు



## కేంద్రమంత్రి నితిన్ గడ్కరితో ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** తిరుపతి పర్యటన నిమిత్తం విచ్చేసిన కేంద్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి నితిన్ గట్కరి కి రాష్ట్ర మంత్రి బిసి జనార్దన్ రెడ్డితో కలిసి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొద్దుల వెంకట సుధీర్ రెడ్డి స్వాగతం పలికారు. స్వాగతం పలికి శ్రీకాళహస్తి ప్రసిద్ధి చెందిన కలంకారి శాలువాతో సన్మానించి గుడిమల్లం ఆలయ విశిష్టతను వివరించే బుక్లెట్ ను అందించి శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి పనులకు సంబంధించి వినతి పత్రం అందించారు.



## కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం

### శంఖంపల్లి పంచాయతీలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలం శంఖంపల్లి పంచాయతీలోని ఆగస్టు 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులు, వృద్ధులు, ఒంటరిమహిళలకు అధికారులు,కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లిఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఎమ్మెల్యే పులివర్తి నాని శుక్రవారం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదిన క్రమం తప్పకుండా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందని తెలిపారు.దానిలో భాగంగా శంఖంపల్లి పంచాయతీలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేశారు. పాకాల మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛను 100% పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని కోరిన ఆయన ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగుతుందని తెలియజేశారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకు వెళ్తానని ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు.కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం అని తెలిపిన ఆయన ప్రజా సమస్యలు ఉంటే స్థానిక నాయకుల ద్వారా కానీ మండల నాయకుల ద్వారా కానీ త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్స్ ఫలితాలలో వివేక్ ప్రభంజనం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రకాశం రోడ్డులోని వివేక్ కోచింగ్ సెంటర్ శిక్షణ పొందిన అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెయిన్స్ పరీక్ష ఫలితాలలో సుమారు 23 మంది టాప్ మార్కులు సాధించారని ఆ సంస్థ డైరెక్టర్ ఏ.శివయ్య తెలిపారు. ఇందులో 200మార్కులకు సుమారు 20మందికిపైగా 144లు పైగా సాధించి కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారని తెలియజేశారు. సంస్థ లాభాపేక్షతో కాకుండా అభ్యర్థుల జీవితాలలో వెలుగులు నింపేందుకు నిపుణులైన అధ్యాపకులతో శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు.

## కార్వేటినగరం సర్కిల్ స్టేషన్‌ను తనిఖీ చేసిన చిత్తూరు జిల్లా ఎస్పీ

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న సర్కిల్ స్టేషన్ ను చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు శుక్రవారం కార్యాలయం తనిఖీ నిర్వహించారు. సర్కిల్ కార్యాలయం మరియు పరిసర ప్రాంతాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన ఎస్పీ పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ మరియు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. %చీణూౄ%, పి.డి.ఎస్ రైస్, తదితర అక్రమ రవాణాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలి. మహిళా పోలీసుల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మైనర్ లపై జరిగే అఘాయిత్యాలు, అనర్థాలపై తెలియజేయాలి. అమ్మాయిలను మోసగించడం, వేధించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో నమోదైన హత్యకేసులకు గల కారణాలపై అధ్యయనం చేసి నియంత్రణకు కృషి చేయాలి. కీలక హత్య కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసి ఛార్జిషీట్లు గౌరవ కోర్టులకు సమర్పించాలి. రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నియంత్రణ చర్యలు చేపట్టాలి. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 %జతీౄ.జ%, తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీలించారు. సర్కిల్ స్టేషన్ లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో నమోదైన, కేసుల్లో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్ట్ లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చెయ్యాలని సూచించారు. సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లోని, నాటు సారా అమ్ముతున్నారని అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఐ హనుమంతప్ప సిబ్బంది పాల్గొన్నారు.



## బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తగ్గుతున్న అడ్మిషన్లు
### ఇంచార్జ్ డిఐఈఓ దయానంద రాజు

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** బస్సు సౌకర్యం లేక పోవడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇంచార్జ్ డిఐఈఓ దయానంద రాజు తెలిపారు. శుక్రవారం నగరం లోని స్థానిక పిసిఆర్ కళాశాల ప్రాంగణం నందు గల డిఐఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇంచార్జ్ డిఐఈఓ దయానంద రాజు మాట్లాడుతూ చిత్తూరు జల్లా పుంగనూరు నియోజకవర్గం లోని బసవరాజు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇదే ప్రాంతంలోని మహిళా జూనియర్ ప్రభుత్వం కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు రవాణా సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు పడుతున్నారని, ఈ రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సుమారు ఒక కోటి రూపాయలు వెచ్చించి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించినప్పటికీ రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందికరంగా మారుతున్నదని అన్ని సబ్జెక్టులకు అధ్యాపకులు అన్ని ఉన్న రవాణా సౌకర్యం లేకపోవడంతో ఆ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని తెలిపారు. రాజు పల్లి, కరసనపల్లి, ముత్తుకూరు, గుడ్ల కళ్ళు, పెద్ద వెలగటూరు, అప్పన పల్లి, ఎస్ ఆర్ పేట, లక్కనపల్లి ప్రభుత్వ పాఠశాల నుండి పుంగనూరు బైరెడ్డి పల్లి మార్గములో గల బసవరాజు ప్రభుత్వ జూనియర్ కళాశాల, మహిళా జూనియర్ కళాశాలల కు విద్యార్థులు వస్తుంటారు. ఈ మార్గంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. బసవరాజు జూనియర్ కళాశాల ప్రాంగణంలో సుమారు ఏడు ఎకరాల స్థలం కలదని, ఇందులో హాస్టల్ సదుపాయం కల్పిస్తే విద్యార్థులు స్థానిక ప్రదేశంలో ఉంటూ విద్యాభ్యాసం చేసుకునేందుకు వెసులుబాటుగా ఉంటుందని తెలిపారు.



## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు నాయుడుకే సాధ్యం :పేరం నాగరాజు నాయుడు

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో శుక్రవారం ఏర్పేడు మండలం చింతలపాలెం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఒక సంవత్సరం కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించారు.రాష్ట్ర అభివృద్ధి ఒక్క చంద్రబాబు నాయుడు కే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, రెడ్డివారి గురువారెడ్డి, పేరం ధనంజయులు నాయుడు, పున్నారావు, శివశంకర్ రెడ్డి, రాఘవేంద్ర, చంద్రారెడ్డి, కేశినేని సుబ్రహ్మణ్యం, మునెయ్య (యూనిట్) ఎక్స్ ఎంపీపీ మురగయ్య, నాగేశ్వరరావు, వెంకయ్య, సురేష్, జగదీష్, చంద్రశేఖర్ నాయుడు క్రిష్ణవేణి, రాజగోపాల్, కేకే రమణయ్య, గుణాయాదవ్, రచటి సుబ్రహ్మ ణ్యం , వెంకటరత్నం నాయుడు, జి. సిద్దయ్య, సుబ్రహ్మణ్యం, ఈశ్వరయ్య, పెంచలయ్య, సి.వెంకటయ్య, డి.రాఘవలునాయుడు, పురుషోత్తం నాయుడు, సి.రామచంద్రయ్య, ఎస్.మధు నాయుడు, ఇ.బాల సుబ్రమణ్యం, సి.చెంత్తయ్య, జి.పోలయ్య, జయప్రకాశ్ నారాయణ, రాజగోపాల్, ఉమశంకర్, దినకరనాయుడు, మనోహర్ నాయుడు జి.సుబ్బుయాదవ్, మండలతెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, చింతలపాలెం టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# అందరూ బాగుండాలి .. అందులో నేనుండాలి...



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజిక వర్గం శాసన సభ్యులు డా. నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం నియోజిక వర్గంలో ని 6 మండలాకు సంబంధించి న 13 మంది కి 15 లక్షల 13 వేల రూపాయలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజిక వర్గం లో ని ప్రజలు పార్టీలకు అతీతంగా ఆరోగ్యంగా ఆర్థికంగా ఉండాలి. అందులో నేనుండాలి అన్నారు. గత ప్రభుత్వం 5 సం పాలనలో ముఖ్య మంత్రి సహానిధికి నోచుకోలేదనిఅన్నారు. చంద్రబాబు

**ముఖ్య మంత్రి సహా నిధి చెక్ ల పంపిణీ లో ఎమ్మెల్యే విజయ శ్రీ...**

ముఖ్యమంత్రి అయిన సం " కాలంలో సూళ్లూరుపేట నియోజక వర్గం లో 1 కోటి యాభై లక్షల రూ.. చెక్ లను లబ్ది దారులకు అందించి వారిని ఆదు కున్న ఘనత చంద్రబాబు నాయుడి కే దక్కిందన్నారు.గత ప్రభు త్వంలో అమ్మ ఒడి క్రింద ఒక బిడ్డకే ఇచ్చారని కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 పథకాలను అమలు చేస్తూ ఇటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు సాగు తున్న చంద్రబాబు నాయుడు పరిపాలన ను చూసి ఓర్వలేక వైయస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ బాబు షూరిటి మోసం గ్యారెంటి అంటు ప్రజలను నమ్మించాలని కుట్ర చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు ప్రజల వద్దకు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు చేరుతున్నాయ లేదా అన్న విషయాలను తెలుసుకునేందుకు తెలుగు దేశం సుపరి పరిపాలన కార్యక్రమం చేపట్టం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో మేము ఏ గ్రామానికి పోయిన మంచి ఆదరణ వస్తుంద ని అన్నారు. మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి, తన చెల్లి ని, తల్లిని, గౌరవించ లేని, నాయుకుడు. ప్రసన్న కుమార్ రెడ్డిని . పరామర్శించేందుకు వచ్చి న జగన్ మోహన్ రెడ్డి కోవూరు మహిళా శాసన సభ్యుల పై మాజీ శాసన సభ్యులు అసభ్యకరంగా మాట్లాడిన ఆయనను సమర్ధించడం సిగ్గు చేటు అన్నారు. నేడు రైతులకు 7 వేలు . రైతుల ఖాతా లో జమ కానుందని అన్నారు. అనంతరం 13 మంది లబ్దిదారకు ముఖ్యమంత్రి సహా నిధి చెక్ లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు, తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జీ నెలవల సుబ్రమణ్యం, సుదాకర్ రెడ్డి,ఎ.యం సి. ఛైర్మన్ ఆకు తోట రమేష్, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కొక్కు శంకరయ్య, ఎ.జి.కిషోర్, మాదవ నాయుడు, పేరు మాలు, నాయుకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## తెలుగులో సహజ కవయిత్రి, యోగిని, భక్తురాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ - మేడసాని మోహన్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలుగులో ప్రత్యేక సహజ కవయిత్రిగా, యోగినిగా, భక్తురాలిగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ ప్రత్యేక గుర్తింపు ఉందని టిటిడి అన్నమాచార్య ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి డా. మేడసాని మోహన్ అభివర్ణించారు. భక్త కవయిత్రి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 208వ వర్ధంతి మహోత్సవములను పురస్కరించుకుని తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో శుక్రవారం సంగీత కచేరి, సాహితీ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మేడసాని మోహన్ మాట్లాడుతూ, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ వ్రాసిన 18 పుస్తకాలలో ఆద్యాత్మిక, భక్తి, మోగ అంశాలకు అధిక ప్రాదాన్యత ఇచ్చారన్నారు. ఇవేకాక ఆయా సందర్భాలలో అశువుగా చెప్పిన పద్యాలు, శ్లోకాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ సందర్భగా ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ఆచార్యులు డా. వి.ఆర్. రాసాని మాట్లాడుతూ అక్షర జ్ఞానం లేని నిరక్ష్యరాస్యులు సైతం అర్థం చేసుకునేలా సంకీర్తనల ప్రక్రియను ఎంచుకుని శ్రీవేంకటేశ్వర మహాత్యాన్ని ప్రచారం చేశారని మాట్లాడారు. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల అద్యాపకురాలు డా. కొణిదల శోభ మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ జీవితం – సమాజానికి ఇస్తున్న సందేశం అనే అంశంపై, ఎస్వీ యూనివర్శిటీ ప్రాచ్యపరిశోధన సంస్థ ప్రతినిధి డా. తొండాటి రాజశేఖర్ మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ విరచిత రమా పరిణయం అనే అంశంపై మాట్లాడారు.అంతకుముందు అన్నమాచార్య కళామందిరంలో అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు ఆర్. సుశీల, కుమారి కోనేరు లక్ష్మీరాజ్యం సంగీత కచేరి నిర్వహించారు. సాయంత్రం జి. లావణ్య, పి. శ్రీనివాస కుమార్ బృందం సంగీత కచేరి నిర్వహించనున్నారు.

**ఆగష్టు 02వ తేదీ కార్యక్రమాలు**

తిరుమలలో శనివారం ఉదయం 09.00 గం.లకు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ బృందావనంలో పుష్పాంజలి, తిరుపతిలో శనివారం ఉదయం 09.00 గం.లకు ఎం.ఆర్. పల్లి కూడలిలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 10.30 గం.లకు సంగీత కచేరి, ఉదయం 11.30 గం.లకు కె. చంద్రశేఖర్ బృందంచే హరికథ, సాయంత్రం సంగీత కచేరి చేపడుతారు. తరిగొండలోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంలో సాయంత్రం ఉత్సవమూర్తులకు కళ్యాణోత్సవం, సంగీత కచేరి, హరికథ నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ ప్రాజెక్ట్ ఇంఛార్జ్ సంచాలకులు కె. రాజగోపాల రావు, అన్నమాచార్య ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. లత, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు అమృతంతో సమానం



**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి అన్నారు. ఆమె తల్లి పాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రొంపిచెర్ల గ్రామపంచాయతీలోని బలిజవీధి అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డకు పాలు ఇవ్వడంతో తల్లికి బిడ్డకు మంచి అనుబంధం ఏర్పడుతుందన్నారు. తల్లి పాలు బిడ్డ హక్కు అని బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలన్నారు. దీని వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఆరు నెలల తర్వాత తల్లి పాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలన్నారు. బాటల్స్ పాలు తాగితే పిల్లలకు శ్వాసకోస వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అమ్మాన్ని, సూపర్వైజర్ పంకజ, ఎం ఎల్ హెచ్ పి గీత, ఏ ఎన్ ఎం సితారా, అంగన్వాడి టీచర్ షాహినా, ఆశ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు శ్రావణం శుభకరం, మంగళకరం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సిరిసందపలతో పాటు విద్య, సంతానం, ఆరోగ్యం, కీర్తి, శక్తి విజయాలందించే అష్టలక్ష్మిని కొలిచే ఈ శ్రావణమాసం మహిళలకు శుభకరం, మంగళకరమని యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎస్.ప్రసాద్ తెలిపారు. రాస్ మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో కెనడి నగర్ లోని శ్రీ అంకాళమ్మ ఆలయంలో శుక్రవారం 300 మహిళలతో వరలక్ష్మీ వ్రత పూజలు వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పూజలు, వ్రతాలు, నోములకు విశేషమైన మాసం శ్రావణమాసం అని, ఉపవాస దీక్షను పాటిస్తూ శివాలయానికి వెళ్లి పరమేశ్వరుని బిల్వ పత్రాలతో పూజిస్తే సమస్త గ్రహ దోషాలు తొలగుతాయని తెలిపారు. నవవధువులు మంగళవారాల్లో మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరించి ముత్తైదువలకు తాంబూలాలు ఇవ్వడం ద్వారా మాంగళ్యం సౌభాగంగా ఉంటుందని తెలిపారు. రాస్ మహిళా పొదుపు సంఘాల సంచాలకుడు వి. నాగరాజు మాట్లాడుతూ శ్రావణ శుక్రవారంలో లక్ష్మీదేవిని యదాశక్తితో పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని అందుకే శుక్రవారంలో లక్ష్మీదేవిని కుంకుమార్చనలు, విశేష పూజలతో ఆరాధిస్తూనే పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారంలో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారని తెలిపారు. మహిళలు సంఘాల ద్వారా



ఆర్థికాభివృద్ధి చెంది కుటుంభాలు ఆయురారోగ్యాలు ఐశ్వరాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం శాస్త్రోక్తంగా వేది పండుతలచే లక్ష్మీవ్రత పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు చేతికర్రలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## నిబంధనలకు విరుద్ధంగా ఎంఈఓలు నియామకం

### - కూటమి ప్రభుత్వంపై విరుచుకపడ్డ ఉపాధ్యాయులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంపై ఏపీ ఉపాధ్యాయ సంఘాలు విరుచుకపడ్డాయి. నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎంఈఓ-1 నియామకాలు చేపట్టిన తీరు



నిబంధనలకు విరుద్ధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నల్లబ్యాడ్జీలతో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ ఉమ్మడి సర్వీస్ నిబంధనలు అమలు కోసం ప్రత్యేక కమిటీ ద్వారా సాధించడానికి ఉపాధ్యాయ సంఘాలు ప్రయత్నిస్తున్న తరుణంలో మండల విద్యాశాఖ అధికారి 1 లుగా కేవలం ప్రభుత్వ పాఠశాలల స్కూల్ అసిస్టెంట్లతో భర్తీ చేయడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను అవమానపరచడమే. మొదటినుండి ప్రభుత్వాధికారులు ప్రభుత్వ ఉపాధ్యాయులకు వత్తాసు పలుకుతూ ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు విఘాతం కలిగిస్తున్నారని విమర్శించారు. ఏకీకృత సర్వీస్ రూల్స్కు సంబంధించి కోర్టు కేసు పెండింగ్లో ఉండగా ఇలాంటి చర్యలు చేపట్టడం చట్ట విరుద్ధమన్నారు. నిరసన కార్యాక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్తవంతమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**కుప్పం, మేజర్ న్యూస్ :** విద్యార్థులందరూ సమస్తవంతమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచిస్తూ, టేలర్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అభినందించారు. కుప్పం పట్టణంలోని టేలర్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో రాకెట్ లాంచింగ్ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ తో పాటు ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు లు విచ్చేశారు. రాకెట్ లాంచింగ్ అనంతరం పలువురు నాయకులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటి ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. రాకెట్ లాంచింగ్ నిర్వహించిన విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు శాంతారామ్, స్థానిక టిడిపి నాయకులు 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

